ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

ఆదివారం | 22 డిసెంబర్ 2024 | 12 పేజీలు

విద్యాహక్కు చట్టం కింద..

ఉద్యోగ నియామకాలు జరపాలి

సీఎం రేవంత్ రెడ్డికి ఆదివాసీ ఎమ్మెల్యేల ప్రతినిధి బృందం విజ్ఞప్తి

- హోటళ్లు, రెస్టారెంట్లలో కుళ్లిన భోజనంపై ఘుమఘుమలాడే రసాయనాలు
- నిబంధనలు పాటించని హోటళ్లు, రెస్టారెంట్ల నిర్వాహకులు
- రోజుల పాటు ఫ్రిజ్జో మాంసం నిల్వలు
- వినియోగించిన నూనె మళ్లీ మళ్లీ వాడకం
- అనారోగ్యం బారిన పడుతున్న జనం
- నామమాత్రపు తనిఖీలు, జరిమానాలకే పరిమితమవుతున్న అధికారులు

బిర్యానీ మాటున బీమారి..!

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

బతకటానికి తిండి తింటాం మనం. కానీ, తింటే బతకలేమని తెలుస్తోంది నేడు. ఇందుగలదు.. అందు లేదన్న సందేహం వలదు.. అన్న చందంగా నేడు ఆహార పదార్థాల్లో కల్తీ, నకిలీలతో ప్రజారోగ్యం దెబ్బతింటోంది. బ్రాండెడ్‌లను పోలిన విధంగా నకిలీలను తయారు చేస్తున్నారు. కల్తీ వస్తువులతో చేసిన ఆహారాన్ని అంటగడుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. సరదాగా, వీకెండ్లో కుటుంబీకులు, స్నేహితులతో బిర్యానీ తిందామని రెస్టారెంట్, హోటల్కు వెళ్లామనుకునే వారు ఒక్క క్షణం ఆలోచించండి. పైన పటారం.. లోన లొటారం అన్న చందంగా మారింది. జిల్లాలోని పలు హోటళ్లు, స్వీటాపుల పరిస్థితి. ఇందుకు అధికారులు తాజా తనిఖీల్లో బయటపడిన కల్తీకారక ఆహారపదార్థాలే నిదర్శనం, మిరిమిట్లు గొలిపే విద్యుత్ కాంతులు, అదాలతో అలంకరణ, గార్డెన్, రెస్టారెంట్కు వెళితే ఆకర్షించేలా వెయిటర్ డ్రెస్ కోడ్ చూసి చాలా బాగుందనుకునే వారికి అక్కడి కిచెనన్ను చూస్తే విస్తుపోవాల్సిందే. ధనార్జనే ధ్యేయంగా నిర్వాహకులు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఇలాంటి వారిపై కఠినంగా వ్యవహరించాల్సిన ఫుడ్సేఫ్టీ అధికారులు నామ్‌కే వాస్తే జరిమానాకే పరిమితమవుతూ 'మామూలు'గా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

మొరం, ఇసుక రవాణాపై

ఉక్కుపాదం మోపండి

- మొరం, ఇసుక రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి..
- అక్రమంగా మొరం తరలిస్తే కేసుల నమోదు, జరిమానా విధించాలని మైనింగ్ అధికారులకు కలెక్టర్ ఆదేశం
- సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి
- వివిధ శాఖల అధికారుల సమావేశంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

కదిలించిన వరుస కథనాలు..

ప్రభాతసమాచారం కథనానికి స్పందన

లింగనిర్ధారణ చట్టరీత్యా నేరం

లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం అని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. జిల్లా స్థాయి సభ్యుల అధికార కమిటీ లింగనిర్ధారణ చట్టంపై శనివారం సమావేశం నిర్వహించారు.

అందుగులగూడలో ఉద్రిక్తత

- విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని ఆందోళన
- పోలీసులు, ఆందోళనకారుల మధ్య తోపులాట
- ఆందోళనకారులను అరెస్టు చేసిన పోలీసులు
- సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల హామీతో ఆందోళన విరమణ..

గుడిహత్నూర్‌లో

టెన్షన్ వాతావరణం

మైనర్ బాలికను కిడ్నాప్ చేసిన యువకుడు

- కాలనీవాసుల రాళ్ల దాడిలో గాయపడ్డ సీఐ, ఎస్సై
- దాడిలో తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితిలో నిందితుడు..
- కాలనీవాసుల రాళ్లదాడిలో ధ్వంసమైన పోలీసు వాహనం
- పోలీసులు నచ్చజెప్పే ప్రయత్నం చేయడంతో తిరగబడ్డ మహిళలు
- గాయపడ్డ సీఐ. ఎస్సైలను చికిత్స నిమిత్తం రిమ్స్‌కు తరలింపు
- నిందితుడి ఇంటికి నిప్పంటించిన కాలనీవాసులు..

మానసికస్థితి సరిగా లేని మైనర్ బాలికను ఓ యువకుడు కిడ్నాప్ చేసి తన ఇంట్లో దాచి ఉంచిన ఘటన గుడిహత్నూర్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో శనివారం చోటు చేసుకుంది. ఎస్సీ కాలనీకి చెందిన చట్ల పోశెట్టి అనే యువకుడు తమ ఇంటి పక్కనే ఉన్న మానసికస్థితి సరిగా లేని మైనర్ బాలికను తన ఇంట్లో దాచి పెట్టాడు. కూలి పనులకు వెళ్లి వచ్చిన బాలిక తల్లిదండ్రులు తమ కూతురు కనిపించ కపోవడంతో పోలీస్ స్టేషన్‌కు వెళ్లి పోలీసులకు తెలుపగా అనుమానంతో పోశెట్టి ఇంటికి వెళ్లి చూడగా అమ్మాయి గదిలో బంధించి ఉంచిన విషయాన్ని గమనించిన పోలీసులు తలుపు పగలగొట్టి అమ్మాయిని బయటకు తీసుకువచ్చారు. కాలనీవాసులకు సమాచారం అందించగా కాలనీవాసులు పెద్ద మొత్తంలో అతని ఇంటి ముందు గుమిగుడి ఆందోళన చేపట్టారు. నిందితుడిని తమకు అప్పగించాలంటూ ఆందోళనకు దిగిన వారికి పోలీసులు నచ్చజెప్పే ప్రయత్నం చేయడంతో పోలీసులపైకి తిరగబడ్డారు.


గుట్టలు మాయం
ప్రకృతికి గాయం

కన్నుకుట్టి ఎసరుపెట్టి..!
మట్టి కోసం గుట్ట మాయం

మొరం అక్రమ తవ్వకాలపై 'ప్రభాతసమాచారం' దినపత్రికలో ప్రచురితమైన కథనాలు

ప్రభాతసమాచారం కథనానికి స్పందన

మొరం, ఇసుక రవాణాపై ఉక్కుపాదం మోపండి

- జిల్లాలో అక్రమ మొరం, ఇసుక రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి..
- అక్రమంగా మొరం తరలిస్తే కేసుల నమోదు, జరిమానా విధించాలని మైనింగ్ అధికారులకు కలెక్టర్ ఆదేశం
- తహసీల్దారులు, రెవెన్యూ అధికారులు మొరం అక్రమ రవాణాపై నిరంతరం పర్యవేక్షించాలి..
- మొరం రవాణాను నిర్మూలించాలి
- తవ్వకాలు జరుగుతున్న ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి
- రెవెన్యూ, భూగర్భజల, మైనింగ్ శాఖ అధికారుల సమావేశంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్, డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం)

నిర్మల్ జిల్లాలోని ముథోల్ నియోజకవర్గంలో ఇటీవల మొరం, ఇసుక తవ్వకాలపై 'ప్రభాత సమాచారం' దినపత్రికలో వరుస కథనాలు ప్రచురితమైన విషయం విధితమే.. నియోజకవర్గంలోని ఆయా గ్రామాల ప్రజలు సైతం మొరం తవ్వకాలపై సంబంధిత శాఖ అధికారులతో పాటు జిల్లా కలెక్టర్‌కు కూడా చాలా సార్లు ఫిర్యాదు చేశారు.

ఈ నేపథ్యంలో శనివారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మొరం, ఇసుక తవ్వకాలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ తన ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్‌తో కలిసి ఆమె రెవెన్యూ, భూగర్భ జల, మైనింగ్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో నిర్మూలించేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్దేశించిన ప్రాంతాలలోనే రాయల్టీ రుసుము చెల్లించి ఇసుక తవ్వకాలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలోని వాగులు, నది పరివాహక ఇసుక తవ్వకాల ప్రాంతాలను గుర్తించి సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. తహసీల్దారులు ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నూతన ఇండ్ల నిర్మాణ అనుమతులు పంచాయతీ కార్యదర్శుల ద్వారా మంజూరు చేసి ఆ నిర్మాణాలకు అవసరమగు ఇసుకకు పంచాయతీ కార్యదర్శుల ద్వారా అనుమతులు ఇప్పించాలన్నారు. ఇసుక అక్రమంగా రవాణా చేసినా, నిల్వ ఉంచినా వెంటనే చట్ట ప్రకారం జరిమానాలు విధించడం, కేసులు నమోదు చేయడం, వాహనాలను జప్తు చేయాలన్నారు. అధికారులంతా ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం నిఘా ఉంచాలని తెలిపారు. రెవెన్యూ అధికారులు పోలీసు శాఖ వారి సమన్వయంతో ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని తెలిపారు. ఇసుకతోపాటు మొరం అక్రమ రవాణా నూ పూర్తిస్థాయిలో నిర్మూలించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏడి మైన్స్ రవీందర్, డిపిఓ శ్రీనివాస్, నిర్మల్, భైంసా ఆర్డీవోలు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డిలు, తహసీల్దార్లు, భూగర్భ జల, మైనింగ్ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఈవీఎం గోదాంను

పరిశీలించిన కలెక్టర్

ఆదిలాబాద్, డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం)

ఈవీఎం గోదాంను కలెక్టర్ రాజర్షి షా శనివారం పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని జిల్లా కేంద్రం శాంతినగర్ వద్దనున్న ఈవీఎం యంత్రాలు, వీవీప్యాట్ భద్రపరుచే గోదాంను రెవెన్యూశాఖ ఎన్నికల విభాగం అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీప్యాట్ గోదాంను క్షుణ్ణంగా తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అదనపు కలెక్టర్ శ్యామలా దేవి తదితరులున్నారు.

ఆదిలాబాద్ సైన్స్ కళాశాలలో 23న జాబ్ మేళా

ఆదిలాబాద్, డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం)

అప్ గ్రేడ్ వారి సహకారంతో హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్, ముతూట్ ఫిన్ కార్ప్ లలో శాశ్వత ప్రాతిపాదికన ఆదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వ సైన్స్ కళాశాలలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సంగీత శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బ్యాంకులలో నెలకు 20వేల పైన జీతభత్యాలు అందుకొనే సువర్ణ అవకాశమని పేర్కొన్నారు. ఈనెల 23న సోమవారం ఉదయం 10 గంటల నుండి ఇంటర్వ్యూ ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. ఏదైనా డిగ్రీ/ బిటెక్ లో 50% మార్కులు కలిగివుండి 1994-2004 మధ్య జన్మించి 30 సంవత్సరాలు లోపు వయసు గలవారు అర్హులని పేర్కొన్నారు. నిరుద్యోగులు ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సిర్పూర్ అటవీ ప్రాంతంలో పులి సంచారం

సిర్పూర్ (టి), డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం)

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి)మండలంలో శనివారం పులి సంచరిస్తుంది. గ్రామస్తులు తెలిపిన కథనం ప్రకారం సిర్పూర్ (టి) మండలం ఇత్యాల పహాడ్ సమీపంలో ప్లాంటేషన్ వద్ద పెద్దపులి కనిపించినట్లు గ్రామస్తులు తెలిపారు. పెద్దపులి కనిపించడంతోగ్రామస్తులు భయాందోళన చెందారు.

మనీక్ గూడ శివారులో చిరుత పులి..

ఆసిఫాబాద్ మండలంలోని మనీక్ గూడ శివారులో చిరుత పులి సంచారం స్థానిక ప్రజలను ఆందోళనకు గురి చేస్తుంది. శనివారం మానిక్ గూడ అటవీ ప్రాంతంలో చిరుత పులి సంచారం కనిపించడంతో స్థానికులు గమనించి అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. చిరుత పులి అడుగులను పరిశీలించారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

హామీల అమలులో విఫలమైన ప్రభుత్వం

మాజీమంత్రి జోగురామన్న

ఆదిలాబాద్, డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం)

రైతులతో పాటు ప్రజానీకానికి 420 హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న అన్నారు. శనివారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రైతులు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాల్సిన బాధ్యత, ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన ప్రభుత్వం మొద్దు నిద్ర వీడడం లేదన్నారు. గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వ పథకాలపై సర్వే చేస్తున్నారన్నారు. ఆదివాసీ గ్రామమైన చించుఘాట్ లో 150 మంది రైతులు రెండు లక్షల రూపాయల లోపు రుణాలు తీసుకుంటే 60 మందికే మాత్రము రుణాలు మాఫీ అయ్యాయని తెలిపారు. తంతోలిలో 266 మందికి పట్టాలుంటే 232 మంది, పెండల్వాడ, సాంగ్విలను కలిపి 2560 మంది రైతులుంటే 1230 మందికి మాత్రమె అయిందన్నారు. దీపాయిగూడలో 400 మందికి రుణమాఫీ కాలేదన్నారు. సగానికి సగం రైతులకు మాఫీ కాలేదని తెలిపారు. రైతు సంబరాల్లో4వ విడతలో జిల్లాలో 6600 మందికి మాఫీ చేస్తే ఒక్కరి ఖాతాలో నగదు జమ కాలేదన్నారు. ఆర్భాటంగా సీఎం ప్రకటించిన ఏ ఒక్కరికి కూడా కాలేదన్నారు. రైతులు ధర్నాలు చేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. రైతు భరోసా ఊసే లేదని, భూముల్లో రాళ్లు రప్పలున్న వాటిని పంపిణీ చేశారని ఆరోపించారు. సోయా పంట కొనుగోళ్లలో తీవ్ర ఇబ్బందులు వస్తున్నాయన్నారు. వీటిపై సమగ్ర సర్వే కొనసాగుతుందని త్వరలో ఆ రిపోర్టును జిల్లా కలెక్టర్‌కు అందిస్తామన్నారు. సమావేశంలో రమేష్, సాజితోద్దీన్, రాజన్న, జగదీష్, రాజు, పరమేశ్వర్, పాల్గొన్నారు.

అన్నంపెట్టే అన్నదాతలు

సంతోషంగా లేరు

అసెంబ్లీలో ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్, డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం)

అందరికీ అన్నం పెట్టే అన్నదాతలు సంతోషంగా లేరని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. శనివారం అసెంబ్లీ సమావేశాల్లో రైతుల సమస్యల గురించి ప్రభుత్వానికి నివేదించారు. వ్యవసాయం కోసం బడ్జెట్లో ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని కోరారు. రైతులు తమ పిల్లలకు కార్పొరేట్ విద్యను అందించలేని పరిస్థితిలో ఉన్నారని అన్నారు. విద్య వైద్య రంగాల్లో రైతులకు ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. విత్తనాలు ఎరువులు పంట పొలాలకు తీసుకెళ్లేందుకు పండించిన పంటను తిరిగి ఇంటికి తెచ్చుకునేలా రహదారుల నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు.

మండలంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సమావేశం

ఇచ్చోడ, డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం)

శనివారం ఇచ్చోడ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొమరం సత్యవతి అధ్యక్షన జనరల్ బాడి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలో జరుగుతున్న, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు.

విధులు సక్రమంగా నిర్వహించాలి

అర్బన్ హెల్త్ సెంటర్ అపరిశుభ్రతపై వైద్యాధికారి ఆగ్రహం..

బెల్లంపల్లి, డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం)
వైద్య సిబ్బంది విధులు సక్రమంగా నిర్వహించాలని డీఎంహెచ్ఓ డాక్టర్ హరీష్ రాజ్ అన్నారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో ఆయన పర్యటించారు. పట్టణంలోని ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న అపరిశుభ్రతపై మండిపడ్డారు. ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఆరోగ్యకేంద్రం నిర్వహణ తీరు ఏమాత్రం బాగోలేదన్నారు. గదుల్లో, పరిసరాల్లో చెత్త పేరుకు పోయి ఉండటాన్ని చూసి ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. విధులు సక్రమంగా నిర్వహించాలని హెచ్చరించారు. సుచరిత ఉన్నారు.

ఆదిలాబాద్‌లో గంజాయి అంతానికి చర్యలు తీసుకోవాలి

ఆదిలాబాద్, డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం)
జిల్లాలో గంజాయి, తదితర నార్కోటిక్ మత్తు పదార్థాలను పూర్తిగా అంతం చేసేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ ఛాం బర్‌లో కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ గౌస్ ఆలం ఆధ్వ ర్యంలో సంబంధిత అధికారులతో నార్కోటిక్ కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాల బారిన ప్రజలు పడకుండా ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, సారథి కళాకారుల గ్రామగ్రామాన గంజాయి, పొగాకు, తదితర వాటిపై క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రచారంగావించాలన్నారు. ఆయా శాఖలకనుగుణంగా ప్రజల్లో సారధి కళాకారులచే అవగాహన కార్యక్ర

ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

మాలు చేపట్టాలని తెలిపారు. రవాణా, క్రయ విక్రయాలను నివారించేందుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో డ్రగ్స్ నివారణ విషయం మీద వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. తరగతుల వారీగా యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. బడికి రాని, బడి మానేసిన పిల్లల వివరాలు సేకరించి డ్రగ్స్ బారిన పడకుండా పిల్లలకు, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇవ్వాలని, వ్యవసాయ క్షేత్రాల్లో గంజాయి పెంచకుండా రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. పాఠశాలల పరిసర ప్రాంతాల్లో మత్తు చాక్లెట్లు, ఇతరత్రా పదార్థాల రూపంలో డ్రగ్స్ విక్రయాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

గంజాయి పై ఉక్కుపాదం మోపాలి..

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి అనే పదం వినపడకుండా గంజాయి పై ఉక్కు పాదం మోపాలని, అందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో జిల్లాలో గంజాయిని అరికట్టేందుకు తమ వంతు కృషి చేయాలని అన్నారు. ఈ ఏడాది 75 కేసులు నమోదయ్యాయని, ఇప్పటి వరకు 987.425 కిలోల గాంజా పట్టుకొని, సుమారు 2 కోట్ల 31 లక్షల 31 వేల 750 విలువ గల గాంజ కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మట్, ట్రైనీ కలెక్టర్ అభిగ్యాన్, ఆర్డీఓ వినోద్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

సీఐని కలిసిన కాంగ్రెస్ నేతలు

బోథ్, డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం)
బోథ్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్ రావును సోనాల మండల కాంగ్రెస్ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను శాలువాతో సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలు అంశాలపై వారితో చర్చించారు. సోనాల పట్టణ అధ్యక్షుడు అనిల్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేశ్, పోతన్న, విజయ్‌భాస్కర్ రెడ్డి ఉన్నారు.

ఇచ్చోడ మార్కెట్ కమిటీ ఛైర్మన్, సభ్యులను

సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

ఇచ్చోడ, డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం)
శనివారం ఇచ్చోడ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యవతి కోటేశ్వర్, వైస్ చైర్మన్ చౌహాన్ శేష రావు ప్రమాణ స్వీకారం చేశారు. వీరితో పాటుగా డైరెక్టర్లు బైరి లచ్చన్న, తుడసం గోవింద్ శ్యామ్ రావు, సిడం జ్యోతిరామ్, కొడప మారుతి, సిడం గంగా ప్రసాద్, రాథోడ్ దూదిరామ్, పెందూర్ సుమలత, పురుక జంగు బాపు, అత్రం గంగారాంలు ఉన్నారు. ఈ సందర్భంగా వారిని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మైముద్ ఖాన్, రాష్ట్ర ఎస్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్ కొమరం కోటేష్, ఇచ్చోడ మండల అధ్యక్షులు కళ్లెం నారాయణ రెడ్డి, గుడిహత్నూర్ మండల అధ్యక్షులు కరుణాకర్, బోథ్ నియోజకవర్గ మైనార్టీ చైర్మన్ ముస్తఫా, ఎస్సీ సెల్ చైర్మన్ కొత్తూరి లక్ష్మణ్, మైనార్టీ మండల చైర్మన్ అబ్దుల్ రషీద్, టౌన్ అధ్యక్షులు విజయ్ సింగ్, మాజీ ఉపసర్పంచ్ షేక్ మహబూబ్, శివ కాంత్, మునేశ్వర్ కోటేష్, లక్ష్మన్న, శంకర్, ఈశ్వర్, జహీర్, మిశ్రం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌లో అనుమతులు

లేకుండా భవన నిర్మాణం

చర్యలు తీసుకోవాలని కమిషనర్‌కు వినతి...

ఆదిలాబాద్, డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం)
పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీలో మున్సిపల్ అనుమతులు లేకుండా నాలుగు అంతస్థుల భవనం నిర్మించారని దీనిపై చర్యలు తీసుకోవాలని 14వ వార్డు కౌన్సలర్ బడాల సుజాత, సృజన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ విషయమై శనివారం మున్సిపల్ కమిషనర్ రాజు ను కలిసి ఫిర్యాదు చేస్తూ వినతిపత్రం అందజేశారు. కాలనీలోని సర్వే నెం.52/1/2లో నిర్మించిన నాల్గంతస్థుల భవనము ఎలాంటి మున్సిపల్ అనుమతులు లేకుండా కట్టడం జరిగిందన్నారు. పలుమార్లుగా కాలనీ తరపు నుంచి బల్దియాకు అభ్యంతరాలు వచ్చినప్పటికిని మా మూళ్ళకు తలొగ్గి ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

గణిత దినోత్సవ

వేడుకలు

జన్నారం, డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం)
జన్నారం మండలంలో ఘనంగా గణిత శాస్త్ర దినోత్సవాన్ని జరుపుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామనుజం చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం గణిత శాస్త్రంలో ఆయన చూపిన శ్రద్ధ, ఆయనకు గణితం పట్ల ఉన్న ఆసక్తిని వివరించారు. విద్యార్థులు గణిత ప్రదర్శనలు శులభమైన పద్దతులను వివరించారు. వివేకానంద పాఠశాలలో విద్యార్థులు రామనుజం నంబర్ 1729 అకారంలో కూర్చోవడం ప్రత్యేక ఆకర్షనగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తెలంగాణ అగ్రి డాక్టర్

అసోసియేషన్ కార్యకవర్గం ఎన్నిక

ఆదిలాబాద్, డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం)
తెలంగాణ అగ్రి డాక్టర్ అసోసియేషన్ (వ్యవసాయ అధికారుల సంఘం) ఆదిలాబాద్ జిల్లా కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు సంఘం చైర్మన్ గా గణేష్ రాథోడ్, అధ్యక్షుడిగా జాదవ్ కైలాష్, జనరల్ సెక్రటరీగా ప్రమోద్ రెడ్డి, కోశాధికారిగా వివేక్, అసోసియేట్ ప్రెసిడెంట్ గా అరుణతో పాటు పలువురిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను శాలువాతో సత్కరించి పలువురు అభినందనలు తెలిపారు.

ఉపరితల గనిపై మల్టీ

డిపార్ట్మెంట్ సమావేశం

శ్రీరాంపూర్, డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం)
శ్రీరాంపూర్ ఏరియాలోని ఉపరితల గని, ఆర్ కె న్యూటెక్ గనులపై మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ జిఎం ఎల్ వి. సూర్యనారాయణ మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ సంస్థకు సంబంధించిన ప్రతి విషయాల పై ఉద్యోగులకు అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. శ్రీరాంపూర్ ఏరియాకు ఉపరితల గని గుండెకాయ లాంటిదని ఉత్పత్తి సాధనలో శ్రీరాంపూర్ ఏరియా ప్రథమ స్థానం రావడానికి ఉద్యోగులు చేసిన కృషి మరువలేనిది అని అన్నారు. గనిలో పరిస్థితులకు అనుగుణంగా అధికారులు, ఉద్యోగులు అందరూ కలిసి పని చేయాలని సూచించారు. ఉద్యోగుల రక్షణ పై అధికారులు ఎల్లప్పుడూ పర్యవేక్షిస్తూ ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బాజీ సైదా, టీం1 కన్వీనర్ గా ఎస్ ఓ టు జిఎం సత్యనారాయణ, టీం 2 కన్వీనర్ గా ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, టీం సభ్యులు మురళీధర్, అరవిందరావు, చిరంజీవులు, కిరణ్ కుమార్, రామకృష్ణ, అమర్నాథ్, కట్ట శ్రీధర్, మహేష్, ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీనివాస్, గనుల అధికారులు పాల్గొన్నారు.

గుడిహత్నూర్‌లో టెన్షన్ వాతావరణం

- మైనర్ బాలికను కిడ్నాప్ చేసిన యువకుడు
- కాలనీవాసుల రాళ్ల దాడిలో గాయపడ్డ సీఐ, ఎస్సై
- అపస్మారక స్థితిలో నిందితుడు
- రాళ్లదాడిలో ధ్వంసమైన పోలీసు వాహనం
- పోలీసులపై తిరగబడ్డ మహిళలు
- నిందితుడి ఇంటికి నిప్పంటించిన కాలనీవాసులు

గుడిహత్నూర్, డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం) మానసిక స్థితి సరిగా లేని మైనర్ బాలికను ఓ యువకుడు కిడ్నాప్ చేసి తన ఇంట్లో దాచి ఉంచిన ఘటన మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో శనివారం చోటు చేసుకుంది. ఎస్సీ కాలనీకి చెందిన చట్ల పోశెట్టి అనే యువకుడు తమ ఇంటి పక్కనే ఉన్న మానసిక స్థితి సరిగా లేని మైనర్ బాలికను తన ఇంట్లో దాచి పెట్టాడు. కూలి పనులకు వెళ్లి వచ్చిన బాలిక తల్లిదండ్రులు తమ కూతురు కనిపించ కపోవడంతో పోలీస్ స్టేషన్‌కి వెళ్లి పోలీసులకు తెలుపగా అనుమానంతో పోశెట్టి ఇంటికి వెళ్లి చూడగా అమ్మాయి గదిలో బంధించి ఉంచిన విషయాన్ని గమనించిన పోలీసులు తలుపు పగలగొట్టి అమ్మాయిని బయటకు తీశారు.కాలనీవాసులకు సమాచారం అందించగా కాలనీవాసులు పెద్ద మొత్తంలో అతని ఇంటి ముందు గుమిగుడి ఆందోళన చేపట్టారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లగా నిందితుడిని బయటకు తీసి తమకు అప్పగించాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు. అనంతరం పోలీసులు బాలిక కుటుంబ సభ్యులకు నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికీ వారు ససేమిరా ఒప్పుకోలేదు. దీంతో ఇచ్చోడ సీఐ భీమేష్, గుడిహత్నూర్ ఇచ్చోడ ఎస్సైలు మహేందర్ తిరుపతి ప్రజలను వారించే ప్రయత్నం చేసినప్పటికీ మహిళలు, పెద్ద ఎత్తున తిరగబడడంతో పరిస్థితి ఉద్ధృతంగా మారింది. ఒక్కసారిగా ప్రజలు రాళ్లదాడికి దిగడంతో దాడిలో సీఐ భీమేష్ తల పగలగా ఇచ్చోడ ఎస్ఐ తిరుపతి కాలికి తీవ్ర గాయం అయింది. పరిస్థితి అదుపు తప్పడంతో లాఠీఛార్జ్ చేసి ప్రజలను చెదరగొట్టి నిందితుడిని పోలీసు వాహనంలో పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తీవ్రంగా గాయపడ్డ సీఐ, ఎస్ఐలను కూడా ఆదిలాబాద్ రిమ్స్‌కు చికిత్స నిమిత్తం తరలించారు. రాళ్ల దాడిలో ఇచ్చోడ ఎస్సై వాహనం ధ్వంసం అయింది. ఇంట్లో బందీగా ఉన్న బాలికను సైతం రిమ్స్‌కు చికిత్స నిమిత్తం తరలించారు. పరిస్థితిని చక్కదిద్దేందుకు ఉట్నూర్ డిఎస్పి నాగేందర్ బలగాలను గుడిహత్నూర్‌కు తరలించి బందోబస్తును పర్యవేక్షిస్తున్నారు. సంఘటనలో నిందితుని ఇంటిని కాలనీవాసులు నిప్పంటించారు.

వసతి గృహ విద్యార్థులకు
మెరుగైన విద్యనందించండి
ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కుష్బు గుప్తా

తిర్యాణి, డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం) ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలని ఐటిడిఎ పిఓ కుష్బు గుప్తా ఉపాధ్యాయులను ఆదేశించారు, శనివారం తిర్యాణి మండలంలోని (బాలికలు)ఆశ్రమ పాఠశాలను సుంగపూర్ మరియు ఆశ్రమ పాఠశాల గిన్నెదారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను పిఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న విద్య, వైద్యం, భోజనంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల అటెండెన్స్ స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతిరోజూ మెనూ ప్రకారం పోషక విలువలు గల పచ్చి ఆకు కూరగాయల ఆహారాన్ని గుడ్లు, పాలు రాగి మాల్టా అందించాలన్నారు సూచించారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలనీ అన్నారు. నిత్యం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రతిరోజు వంటగది, స్టోర్ రూమ్, తాగునీరు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు భోదించారు. సబ్జెక్టుల వారీగా ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఔషధాల రిజిస్టార్ పరిశీలించి ఔషధాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు.. ఏమైనా మరమ్మతులు ఉంటే తమకి తెలియజేయాలన్నారు. దోమల వలన వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా, ఆశ్రమ పాఠశాలలో సరఫరా అవ్వుతున్న సరుకులని నాణ్యతలేని సరకులని సరఫరా చెయ్యరాదని వార్డెన్ ఆదేశించారు. విద్యార్థులకు అందిస్తున్న విద్య, వైద్యం, భోజనంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రతిరోజూ మెనూ ప్రకారం పోషక విలువలు గల పచ్చి ఆకు కూరగాయల ఆహారాన్ని మరియు గుడ్లు, పాలు రాగి మాల్టా అందించాలన్నారు సూచించారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలనీ అన్నారు. నిత్యం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రతిరోజు వంటగది, స్టోర్ రూమ్, తాగునీరు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆశ్రమ పాఠశాలలో సరఫరా అవ్వుతున్న కూరగాయలు, సరుకులని నాణ్యత లోపం లేకుండా చూపాలని ప్రధానోపాధ్యాయులకి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సజావుగా సామాజిక తనిఖీ ప్రజావేదిక

బజార్‌హత్నూర్, డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం) మండల కేంద్రంలో నిర్వహించిన సామాజిక తనిఖీ ప్రజావేదిక సజావుగా సాగింది. మండలంలోని 30 గ్రామాల్లో జరిగిన ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టిన పనులపై శనివారం మండలకేంద్రంలోని రైతు వేదికలో 14వ సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఏప్రిల్ 2023 నుంచి మార్చి 2024 వరకు రూ.5.82 కోట్లతో వివిధ పనులు చేపట్టారు. వీటిపై పది బృందాలతో డీఆర్పీలు, ఎస్ఆర్పీలు, వీఏలు తనిఖీ చేశారు. ఇందులో పలు అవకతవకలు గుర్తించినట్లు పీడీ సాయన్న తెలిపారు. వాటిని అవకతవకలకు పాల్పడిన వారి నుంచి రికవరీ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పిడి సాయన్న మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు ఉపయోగపడే మొక్కలు నాటాలని, పాఠశాలలో మునగ, కరివేపాకు, పొప్పయి తదితర మొక్కలను నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడిసనల్ పీడీ కుటుంబరావు, డివిఓ రాజేశ్వర్, ఎంపీడీఓ శ్రీనివాస్, ఏపిఓ శ్రీనివాస్,ఎస్ఆర్పి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా
హ్యాండ్‌బాల్ పోటీలు

ఆసిఫాబాద్, డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం) పట్టణంలోని గిరిజన క్రీడాపాఠశాలలో ఉమ్మడి ఆదిలాబాద్‌జిల్లా హ్యాండ్‌బాల్ జూనియర్ బాలబాలికల జట్టు ఎంపికపోటీలను డీవైఎస్‌వో రమా దేవి, హ్యాండ్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి కనపర్తి రమేష్, జిల్లా గిరిజన క్రీడలఅధికారి మీనారెడ్డి ప్రారంభించారు. ఈపోటిల్లో ఉమ్మడి జిల్లానుంచి 200మందిక్రీడాకారులు పాల్గొన్నారు. బాలికల విభాగంలో కుమరంభీం ఆసిఫాబాద్ ప్రథమ, రెండవ స్థానంలో ఆదిలాబాద్, బాలురవిభాగంలో ప్రథమ మంచిర్యాల, రెండోస్థానంలో ఆసిఫాబాద్ నిలిచాయి. ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాలురు 16మంది, బాలికలు 16మందిని ఎంపిక చేసినట్లు వారు పేర్కొన్నారు. ఆదివారం నుంచి ఈనెల26వరకు స్థానిక క్రీడాపాఠశాలలో కోచింగ్ క్యాంపు నిర్వహించి ఈనెల27నుంచి 29వరకు వరంగల్ జిల్లా హనుమకొండలో జరిగే రాష్ట్రస్థాయి సీఎంకప్ పోటీల్లో పాల్గొంటారని వారు పేర్కొన్నారు.

విద్యార్థిని కుటుంబానికి అండగా నిలిచిన
బీఆర్ఎస్ నాయకులు

ఆసిఫాబాద్, డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం) ఆసిఫాబాద్ జిల్లా బిసి హాస్టల్‌లో శుక్రవారం అస్వస్థకు గురై ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వైద్యం అందక బెజ్జూరు మండలం అందుగుల గూడ గ్రామానికి చెందిన విద్యార్థి వెంకటలక్ష్మి అనారోగ్యంతో మృతి చెందింది. అయితే ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్యేన, సరైన వసతులు లేక సమయానికి వైద్యం అందకపోవడంతో విద్యార్థిని ఆరోగ్యం విషమించి చనిపోవడం జరిగిందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. శనివారం బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, తగిన పరిహారం అందేలా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నాయకులు, విద్యార్థి సంఘాలు కార్యక్రమం చేపట్టారు. ఆందోళన చేస్తున్న నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకొని బెజ్జూర్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. అయితే బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేయడంతో కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, బాధిత కుటుంబానికి ఇల్లు, రూ.10 లక్షల పరిహారం ఇస్తామని జిల్లా అదనపు కలెక్టర్ శ్రద్ధ శుక్ల హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

ప్రతీ పండుగను ప్రజలందరు

సమష్టిగా జరుపుకోవడం సంతోషకరం

మంచిర్యాలజిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల, డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం)

జిల్లాలో ప్రతి పండుగను ప్రజలందరు కలిసి జరుపుకోవడం సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. క్రిస్మస్ వేడుకలలో భాగంగా శనివారం జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డులో గల హరిత ఫంక్షన్ హాల్లో జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ విందు కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి, మంచిర్యాల మండల తహశిల్దార్ రఫతుల్లాతో కలిసి పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కుల, మత బేధాలు లేకుండా ప్రతి పండుగను అందరు కలిసి వేడుకగా జరుపుకోవడం సంతోషంగా ఉందని, దసరా, దీపావళి, సంక్రాంతి, మొహర్రం, రంజాన్, క్రిస్మస్ వంటి ప్రతి పండుగకు ప్రజలు ఆనందంగా ఉండేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అందరినీ సమానంగా చూస్తుందని, రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను నిర్వహించడం జరుగుతుందపి, నియోజకవర్గానికి 2 లక్షల రూపాయలు అందించడం జరిగిందనీ తెలిపారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారు కూడా పండుగను జరుపుకునే విధంగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. సమాజంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు చోటు లేకుండా శాంతియుత వాతావరణంలో ప్రజలందరు కలిసి పండుగలు జరుపుకోవడం మంచి విషయమని అన్నారు. ఈ నెల 25న క్రిస్మస్ పండుగ వేడుకలను ప్రజలందరు సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను

రెగ్యులరైజ్ చేయాలి

డీసీసీ అధ్యక్షుడికి వినతి..

నిర్మల్, డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం)

కాంట్రాక్ట్ ఏఎన్ఎం లను ఎలాంటి రాత పరీక్ష లేకుండా రెగ్యులరైజ్ చేయాలని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావుకు శనివారం జిల్లా కేంద్రంలో వైద్య ఆరోగ్య ఉద్యోగ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. గతంలో ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం ఈనెల 29 నిర్వహించే ఫిమేల్ మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ పోటీ పరీక్షను రద్దు చేయాలని కోరారు. స్పందించిన శ్రీహరిరావు రెండవ ఏఎన్ఎంల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారు.గ్యులరైజ్ చేయాలని కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను ఎలాంటి రాత పరీక్ష లేకుండా రెగ్యులరైజ్ చేయాలని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావుకి శనివారం జిల్లా కేంద్రంలో వైద్య ఆరోగ్య ఉద్యోగ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. కాంట్రాక్టు ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని విన్నవించారు. స్పందించిన శ్రీహరిరావు రెండవ ఏఎన్ ఎంల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారు.

ఆర్ట్స్ కళాశాలలో ధ్యాన దినోత్సవం

ఆదిలాబాద్, డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం)

పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాలలో 32 తెలంగాణ ఎన్సిసి బెటాలియన్ ఆధ్వర్యంలో మొదటి ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని నిర్వహించారు. శనివారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ముఖ్య అతిథిగా శిక్షకులు ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రఘు గణపతి, ఎన్సిసి జెసిఓ భగీరథరామ్, ఎన్సిసి కేర్ టేకర్ అధికారి చంద్రకాంత్ బెటాలియన్ సిబ్బంది బ్రిజేష్ కుమార్, ఆంజనేయులు పాల్గొన్నారు.

నిరుపేదల పెన్నిధి కాంగ్రెస్ ప్రభుత్వం

డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు

నిర్మల్, డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం)

నిరుపేదల పెన్నిధిగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం లాంటిదని ఆయన తెలిపారు. నిర్మల్ నియోజకవర్గంలోని నిర్మల్ పట్టణంతో పాటు ఆయా గ్రామాలకు చెందిన 37 మంది లబ్ధిదారులకు శనివారం జిల్లా కేంద్రంలోని డీసీసీ క్యాంప్ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు, నిర్మల్ పురపాలక సంఘం చైర్మన్ గంద్రత్ ఈశ్వర్‌తో కలిసిచెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలకు సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన, ప్రజా పాలన అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్, సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాది, పట్టణ అధ్యక్షులు నందెడపు చిన్ను,కౌన్సిలర్లు శనిగారపు నరేష్, సోన్, దిలావర్పూర్, మామడ నర్సాపూర్ మండల అధ్యక్షులు మధుకర్ రెడ్డి ,సాగర్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి, నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటల శ్రీనివాస్ ,లక్ష్మంచంద జెడ్పిటిసి ఓస రాజేశ్వర్, నిమ్మ సాయన్న, అరుగుల రమణ, కటకం రాజారెడ్డి ,కొట్టె శేకర్,సబా కలీం, కొంతం గణేష్, అడపా శ్రీకాంత్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఒకే కుటుంబంలో

ఆరుగురు ఉపాధ్యాయులు

భైంసా, డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం)

భైంసా పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ సయ్యద్ మహమ్మద్ పాష ఽషఫీయా దంపతులకు కు నలుగురు కూతుళ్లు, ఇద్దరు కుమారులు జన్మించారు. వీరంతా ప్రభుత్వ ఉపాధ్యాయులుగా నియమకం కావడం తో ఎస్. ఎం. పాషాను మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఒక కుటుంబం లో ఆరుగురు టీచర్లు కావడం గర్వకారణం అన్నారు. ఇద్దరు దంపతులు ప్రైవేట్ టీచర్లుగా పనిచేస్తూ తమ పిల్లల్ని మంచి చదువులు చదివించి, వారిని ఉన్నత స్థానం లో ఉంచడం అభినందనీయమన్నారు. ఆరుగురు సంతానం లో మొదటి కూతురు హర్షియా ఇంద్రవెల్లి లో ఎస్.జి.టి.గా, రెండవ కూతురు సుమియా మామడ మండల కేంద్రంలో ఉపాధ్యాయురాలుగా, మూడవ కూతురు సానియా పిజిటిగా, చిన్న కూతురు రుబి నిర్మల్‌లో ఎస్.జిటిగా, ఇద్దరు కొడుకులు అతిఫ్ ఓమెద్, ఫహద్ లు ముథోల్ మండలం లో ప్రభుత్వ ఉపాధ్యాయు లు గా విధులు నిర్వహిస్తున్నారు. కుటుంబంలో ఆరుగురు సంతానము ఉపాధ్యాయులు కావడంతో ఆ కుటుంబంలో ఆనందం విల్లవిరుస్తుంది. ఈసన్మాన కార్యక్రమం లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ,మార్కెట్ కమిటీ సిబ్బంది, రైతులు పాటు పలువురు పాల్గొన్నారు.

పాఠశాలలో ఫుడ్ మేళా

జైనథ్, డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం)

జైనథ్ మండలం జామిని ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం ఫుడ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం సైతం ఏర్పాటు చేశారు. సమావేశానికి వచ్చిన తల్లిదండ్రులు పిల్లలు తీసుకొని వచ్చిన వంటకాలను రుచి చూసి ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యే విధంగా చూడాలని తల్లిదండ్రులకు ప్రధానోపాధ్యాయులు శరత్ కుమార్ సూచించారు.

ఆసిఫాబాద్ జిల్లా ఏఈఈ అసోసియేషన్ ఏర్పాటు

ఆసిఫాబాద్, డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం)

కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని అన్ని శాఖల అసిస్టెంట్ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ల సమావేశం శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఏఈఈ అసోసియేషన్ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ప్రెసిడెంట్ గా రాజ్ కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ గా ప్రశాంత్, జనరల్ సెక్రటరీగా పవన్ కళ్యాణ్, వైస్ ప్రెసిడెంట్లుగా సాయి కృష్ణ, మౌనిక, ట్రేసరెర్ గా సాయితేజ, జాయింట్ సెక్రటరీస్ గా క్రాంతి, సాయి సిద్దార్థ, ఎక్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా మణితేజ, స్వామి మొదలగు వారు సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.

సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల
సమ్మెకు టీఎన్జీవోస్ మద్దతు

మంచిర్యాల, డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం)
మంచిర్యాల జిల్లాలో సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు మద్దతు ఇస్తున్నట్లు టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ప్రకటించారు. మంచిర్యాల కలెక్టరేట్ ఎదుట సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల సమ్మె శిబిరాన్ని శనివారం సందర్శించి సంఘీభావం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను టీఎన్జీవోస్ కేంద్ర సంఘం ద్వారా సీఎం రేవంత్ రెడ్డి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

ర్యాలీని విజయవంతం చేయండి

ఆదిలాబాద్, డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం)
రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై కేంద్ర హోంశాఖ మంత్రి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఈనెల 22న ఆదివారం ఆదిలాబాద్‌లో నిరసన ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, ర్యాలీని విజయవంతం చేయాలని అంబేద్కర్ ఆత్మ గౌరవ ఉమ్మడి ఉద్యమ కార్యాచరణ కమిటీ నాయకులు గణేష్ అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పార్టీలకు అతీతంగా అంబేద్కర్ వాదులు మానవతావాదులు విద్యావంతులు ఉద్యోగులు పాల్గొనాలన్నారు.

రామానుజన్ జయంతి

ఇచ్చోడ, డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం)
గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని ఇచ్చోడ మండల కేంద్రంలోని గోల్డెన్ లీఫ్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎస్సై తిరుపతి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన గణిత ప్రయోగాలను పరిశీలించారు. గణిత సమస్యలను సృజనాత్మకతతో ప్రయోగత్మాకంగా చేసిన ప్రాజెక్టులు ఎంతో ఆకట్టుకునేవిధంగా ఉన్నాయని ఆయన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు గొప్ప లక్ష్యలను ఎంచుకుని లక్ష్య సాధన కోసం నిరంతరం కృషి చేయాలన్నారు. రామానుజన్ జీవితం ఆదర్శనీయమని బాల్యం నుండే రామానుజన్ చేసిన మ్యాథ్స్ మ్యాజిక్‌తో యావత్ ప్రపంచంమే అశ్చర్యానికి గురైందని విద్యార్థులకు వివరించారు.

విలేకరి కుటుంబానికి ఆర్థిక సహాయం

ఆదిలాబాద్, డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం)
ఇటీవల అనారోగ్యం కారణంగా మీడియా కెమెరామెన్ కంచు సుభాష్ మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న సామాజిక కార్యకర్త ముడుపు మౌనిష్ రెడ్డి శనివారం పట్టణంలోని కొలిపూర్‌లోని ఆయన ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి ఆర్థిక పరిస్థితి తెలుసుకొని ఆర్థిక సహాయం అందజేశారు.

అంగరంగ వైభవంగా అయ్యప్ప ఆరాట్టు ఉత్సవం

జన్నారం, డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం)
మండల కేంద్రంలోని హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం రోజున అయ్యప్ప స్వామి ఆరాట్టు ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. గణపతి,సుబ్రహ్మణ్య,అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాలను బాదంపెల్లి గోదావరికి తీసుకువెళ్లి వేద పండితులు కాకేరి రాజనరేంద్ర శర్మ,రుకేశ్ శర్మ,సంజయ్ త్రిపాఠీల వేద మంత్రాలచే పంచామృతాలతో అభిషేకాలు,అర్చనలు నిర్వహిం చారు. అనంతరం స్వామి వార్ల ఉత్సవ విగ్రహాలను గోదావరిలో జలాభిషేకం అనంతరం స్వామి వారి చిత్రపటాలను ఉత్సవ విగ్రహాలను మండపం నుంచి జన్నారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం నుండి అయ్యప్ప దేవాలయం వరకు పేట తుళ్ళి ఆడుకుంటూ నృత్యాలు చేసుకుంటూ శోభయాత్ర కొనసాగించారు. అనంతపురం భక్తులకు దేవాలయంలో

అన్నదానం నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు శీల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి కిషన్ రెడ్డి, కోశాధికారి రమేష్ గౌడ్, గురుస్వాములు పాల్గొన్నారు.

జనకాపూర్‌లో 24న మినీ జాబ్ మేళా

ఆసిఫాబాద్, డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం)
జిల్లా కేంద్రంలోని జనకాపూర్ లో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ కేంద్రంలో ఈ నెల 24వ తేదీ ఉదయం 11 గంటలకు జిల్లా ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతకు మినీ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్.బి.ఐ. కార్డ్ జీనియస్ కన్సల్టెంట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో మంచిర్యాల, గోదావరిఖని, ఆసిఫాబాద్, కరీంనగర్, హైదరాబాద్ ప్రాంతాలలో పని చేసేందుకు 100 బ్రాంచ్ రిలేషన్షిప్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు ఎస్. ఎస్. సి. నుండి ఏదేని డిగ్రీ కలిగి ఉండాలని, 19-30 సంవత్సరాల వయసు కలిగి ఉండాలని తెలిపారు. ఇతర వివరాలకు 9440514962, 9502786438, 9160608476 నెంబర్ లలో సంప్రదించవచ్చని, ఆసక్తి, అర్హత గల జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

అటవీశాఖ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ

తిర్యాణి, డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం)
మండలంలోని మంగి గ్రామ పంచాయతీ పరిధిలో గిన్నెధరి అటవీ శాఖ ఆధ్వర్యంలో డిఎఫ్ఓ ఆదేశాల మేరకు సామాజిక సేవలో భాగంగా పేదవారికి దుప్పట్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా తిర్యాని, గిన్నెధరి అటవీశాఖ అధికారులు శ్రీనివాస్, సరోజ లు మాట్లాడుతూ అటవీ సంపద సంరక్షణ కు ప్రతి ఒక్కరు బాధ్యతగా కృషి చేయాలన్నారు. రాబోయే వేసవి దృష్ట్యా రైతులు పంట పొలాల్లోని వ్యర్థ పదార్థాలకు నిప్పు పెట్టినప్పుడు అటవీ ప్రాతంలోకి వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని అలాగే తేనె, ఇప్పపువ్వు, తునికి ఆకు సేకరణ సందర్భంలో అటవీ ప్రాంతంలో ఉండే ఎండు ఆకులకు నిప్పు పెట్టవద్దన్నారు.నిప్పు పెడితే నిప్పు అటవీ ప్రాంతమంతా విస్తరిస్తే అడవికి నష్టం వాటిల్లే ప్రమాదం ఉంటుందన్నారు.ఎవరైనా అక్రమంగా అటవీ సంపద తరలిస్తే కఠినంగా చర్యలు ఉంటాయని వారు వివరించారు.ఈ కార్యక్రమంలో షావాజ్ ఉప అటవీ క్షేత్ర అధికారి ఎఫ్ఎస్ఓ రవీంధర్,సెక్షన్ అధికారులు, వేణిగోపాల్ రెడ్డి,లక్ష్మణ్ , సురేష్,అసిస్టెంట్ బీట్ అధికారులు సురేష్, రవి, మధుకర్, సురేష్, కృష్ణ చైతన్య, వంశీ,ఆదివాసీ జిల్లా అధ్యక్షులు మోతీరాం, తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు గణపతి, తాను గిన్నెదరి సర్ మెడి తాను,మాజీ సర్పంచ్, ఉపసర్పంచ్, గ్రామ పటేల్ గిన్నెదరి అటవీ సిబ్బంది గోపి, సుమన్, తారాచంద్, తదితరులు, పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

కాగజ్‌నగర్, డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం)
జాతీయ గణిత దినోత్సవం పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతగూడ లో గణిత దినోత్సవ వేడుక లు శనివారం ఘనంగా నిర్వహించడం జరిగినది .ఈ సందర్భంగా భారతదేశ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పుష్పాలంకరణ చేశారు. పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సుధాకర్ మాట్లాడుతూ గణితం మన నిత్య ఒక భాగమని గణితాన్ని నేర్చుకున్న విద్యార్థి తన నిత్యజీవిత సమస్యలను తానే స్వయంగా సాధించగలుగుతాడని కావున గణితాన్ని ఇష్టముతో నేర్చుకోవాలని అన్నారు. గణిత ఉపాధ్యాయులు మోహన్ దుర్గం మాట్లాడుతూ శాస్త్రాలకే శాస్త్రం గణిత శాస్త్రం అని నేడు ప్రపంచం లో సాంకేతిక పరిజ్ఞానం ఇంతగా అభివృద్ధి చెందడానికి గణితం కారణం అన్నారు. గణితం నేర్చుకున్న వారి జీవితం ఒక క్రమమైన పద్ధతిలో ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు గణిత క్విజ్ గణిత పజిల్స్ నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పండరినాథ్, గులాబ్ రావు, సంపతి, రజిత తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌లో ఘనంగా
గణిత దినోత్సవ వేడుకలు

ఆదిలాబాద్, డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం)
గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామనుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవ వేడుకలను పట్టణంలోని ఆయా పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈనెల 22న శ్రీనివాసన్ జన్మదినం కాగా ఆ రోజు ఆదివారం కావడంతో శనివారమే పాఠశాలల్లో వేడుకలను నిర్వహించారు. పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో గణిత దినోత్సవం సందర్భంగా ప్రదర్శనాలు నిర్వహించారు. దీనికి ప్రభుత్వ గణిత సబ్జెక్ట్ ఉపాధ్యాయులు గిరిష్, సుకుమార్, మహేందర్, అథిత్య కళాశాల ప్రిన్సిపల్ రకేష్‌తో పాటు స్కూల్ ప్రిన్సిపల్ కమలకర్ రెడ్డి ముఖ్యఅథితుగా హాజరయ్యారు. ముందుగా ప్రదర్శనలను ప్రారంభించి విద్యార్థులు గణిత దినోత్సవం సందర్భంగా తయారు చేసిన ఎగ్జిబిట్లను పరిశీలించి అభినందనలు తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ సందర్భంగా మ్యాథ్స్ టీచర్ గిరిష్ మాట్లాడుతూ.. సంఖ్య సిద్ధాంతంలో శ్రీనివాసన్ ప్రత్యేకంగా పరిగణించపడుతారన్నారు. విభజన ఫంక్షన్ లో పురోగతి సాధించారని తెలిపారు. ప్రతి ఏటా డిసెంబర్ 22న జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహిస్తారన్నారు. 22న ఆదివారం కావడంతో శనివారమే నిర్వహిస్తున్నామని తెలిపారు. చిన్నప్పటి నుంచే శ్రీనివాసన్ కు గణితంపై మంచి పట్టు ఉండేందన్నారు. అతన్ని ఆదర్శంగా తీసుకోని విద్యార్థులు గణితంలో రాణించాలని సూచించారు. పేరెంట్ టీచర్స్ కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గౌతమ్ మాడల్ పాఠశాలలో..
పట్టణంలోని గౌతం మోడల్ పాఠశాలలో మ్యాథ్స్ డే వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గణిత ప్రదర్శనాలు ఇవ్వడం విద్యార్థులు వాటిని తిలకించారు. ముందుగా రాజమనుజం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు తయారు చేసిన ఎగ్జిబిట్లను పరిశీలించి విద్యార్థుల ప్రతిభను చేసి ఉపాధ్యాయులు వారిని అభినందించారు. ప్రిన్సిపల్ బసంత్ కుమార్ దాస్, వైస్ ప్రిన్సిపల్ షర్జిల్, లక్ష్మీ, పీఈటీ గోవింద్, నగేష్ ఉన్నారు.

విద్యార్థులకు ప్యాడ్, పెన్నుల పంపిణీ

పెంచికల్‌పేట్, డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం)
మండలంలోని చెడ్వాయి జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలలో శనివారం బీజీపీ నేత శ్రీనివాస్ కుమారుడు సాయికిరణ్ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ ,పెన్నులు,ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పంపిణీ చేశారు. శంకరయ్య, నానయ్య, మహేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఫుడ్ ఫెస్టివల్‌లో తల్లుల వంటలు.. పిల్లల రుచులు

నిర్మల్, డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం)
రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వుల మేరకు శనివారం జిల్లాలోని అన్ని పాఠశాలల్లో పేరెంట్ టీచర్స్ మీటింగ్ లు అట్టహాసంగా జరిగాయి. అంతేకాకుండా ఫుడ్ ఫెస్టివల్ కూడా ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. ఆయా చోట్ల విద్యార్థులు తమ తమ ఇండ్లలో వివిధ రకాల పిండివంటలు, పులిహోరలు తయారు చేసుకుని వచ్చారు. కొంతమంది విద్యార్థులు సీజనల్ పండ్లను తీసుకొచ్చారు. తీసుకొచ్చిన ఆహార పదార్థాలను ప్రదర్శించారు. మరికొన్ని పాఠశాలలో విద్యార్థుల తల్లులు రుచికరమైన వంటలు తీసుకొచ్చి విద్యార్థులకు ,హాజరైన అధికారులకు రుచి చూపించారు. ఈ నేపథ్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, సోన్ మండలంలోని కడ్తాల్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి, పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో పాలుపంచుకున్నారు.

ఫుడ్ ఫెస్టివల్ ప్రదర్శనను తిలకించిన డిఈఓ...

పాఠశాలలో విద్యార్థుల తల్లులు తమ ఇంటిలో తయారుచేసి తెచ్చిన ఆహార పదార్థాలను ప్రదర్శనకు ఉంచారు.రుచి చూసిన విద్యాశాఖ అధికారి రామారావు ఫుడ్ ఫెస్టివల్ లు తమ ఇండ్లలో తయారుచేసి తీసుకొచ్చిన వాటిని షేర్ చేసుకోవడం ద్వారా విద్యార్థుల్లో పంచుకునే గుణం పెంపొందుతుందని అన్నారు .విద్యార్థులు విద్య అభ్యసించడం తోపాటు ఇండ్లలో తమ తల్లిదండ్రులకు సహకరించాలని సూచించారు.

మంజులాపూర్ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్...

నిర్మల్ పట్టణంలోని మంజులాపూర్ ఉన్నత పాఠశాలలో శనివారం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ఫెస్టివల్‌లో విద్యార్థులు ఇంట్లో తయారు చేసిన రక రకాల వంటకాలను ప్రదర్శించారు. విద్యార్థులు,ఉపాధ్యాయులు, పోషకులు వంటకాల రుచిని ఆస్వాదించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యారాలు , జిల్లా సహాయ పరీక్షల కమిషనర్ సిద్ద పద్మ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోషకులు ,ఉపాధ్యాయుల సమావేశంలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించామని చెప్పారు. విద్యార్థినీలు మంచి పోషక విలువలు కలిగిన వివిధ రకాల ఆహార పదార్థాలను తయారు చేసి తీసుకొని రావడం చాలా సంతోషకరమైన విషయని చెప్పారు. విద్యార్థులు తెచ్చిన తెలంగాణా వంటకాలు అందరిని ఆకర్షించాయని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హేమలత, సంతోష్ కుమార్,రాజేందర్, సురేందర్, శ్రీనివాస్, మసి ఉద్దీన్,సునీత, విద్యారాణి, ఆశాకిరణ్, ముత్తన్న, నర్సయ్య లతో పాటు పోషకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతి

మందమర్రి, డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం)
మందమర్రిలోని జాతీయ రహదారి పైనా మేడారం వద్ద రోడ్డు దాటుతూ ఉండగా మంచిర్యాల వైపు నుండి బెల్లంపల్లి వైపుకు వెళుతున్న ద్విచక్ర వాహనం ఢీకొ ట్టడంతో మంచిర్యాల పట్టణం చున్నం బట్టికి చెందిన మహాత్మా సంతోష్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఢీకొట్టిన ద్విచక్ర వాహన చోదకుడు పరిస్థితి కూడా సీరియస్ గా ఉన్నట్లు మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

అమిత్ షా వ్యాఖ్యలపై కొనసాగుతున్న నిరసనలు

ఆదిలాబాద్, డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం)
డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే పదవులను అనుభవిస్తు ఆయనను అవమాన పరిచేలా కేంద్ర హోం మంత్రి షా చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవడంతో పాటు తన పదవీకి రాజీనామ చేయాలని కాంగ్రెస్ పార్లమెంట్ ఇన్చార్జి ఆత్రం సుగుణ, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం దళిత సంఘాలు, ఆయా పార్టీల ఆధ్వర్యంలో అమిత్ షా వ్యాఖ్యలను నిరసిస్తూ అంబేద్కర్ చౌక్‌లో ఆందళోన చేపట్టారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నినాదాలు చేశారు. అనంతరం కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఫ్లెక్సీని దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్చార్జి ఆత్రం సుగుణ మాట్లాడుతూ.. హోం శాఖ మంత్రి పార్లమెంట్సాక్షిగా అంబేద్కర్ పేరును తలవడం కంటే దేవుడి పేరు తలచుకుంటే స్వర్గం ప్రప్తిసుందని మాట్లాడడం అహంకారానికి నిదర్శమన్నారు. బడుగుబలహీన వర్గాల కోసం రాజ్యాంగం రచించి ఇచ్చిన మహానీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. అనగారిన వర్గాల్లో ఆశ జ్యోతిగా వచ్చిన ఆయన్ను ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నికైన అమిత్ షా అవమానించేల వ్యాంగంగా మాట్లాడడం సరికాదన్నారు. వెంటనే ఆయన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవడంతో పాటు హోం శాఖ మంత్రి పదవికి రాజీనామ చేయాలన్నారు. అలాగే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అమిత్ షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు భారత్ వాఘ్మరే, రత్నజాడే ప్రజ్ఞాకుమార్, జమీల్, శోభతాయి తుల్జాపూరే, ఇర్ఫాన్ పాల్గొన్నారు.

ఆష్టా పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్

ముథోల్, డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం)
మండలంలోని ఆష్టా గ్రామంలో జడ్పి హెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ ఫెసివల్‌ను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో పోషకులకు విద్యార్థులు తీసుకోవలసిన సూచనలను అందజేశారు. వాతావరణ మార్పుల దృష్టా తీసుకోవలసిన జాగ్రత్తలు తెలిపారు. ఫుడ్ ఫెస్టివల్‌లో భాగంగా మంచి పోషక విలువలు కలిగిన వివిధ ఆహార పదార్థాలను విద్యార్థులు ప్రదర్శించారని ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు సాయి రెడ్డి,తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునంద దేవి, గంగాధర్, వేణు గోపాల్, శ్రీనివాస్, నవీన్, దేవన్న, సురేష్, రామ్ మోహన్, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నెన్నెల పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన బెల్లంపల్లి ఏసీపీ

మంచిర్యాల (బెల్లంపల్లి), డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం)
రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలోని నెన్నల్ పోలీస్ స్టేషన్ ను శనివారం బెల్లంపల్లి ఏసిపి ఎ.రవికుమార్ రూరల్ సీఐ అఫ్జలుద్దీన్ తో కలిసి సందర్శించారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న ఏసీపీ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడివారు చేసే విధులు, ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడగడం జరిగింది. పోలీస్ స్టేషన్ రికార్డ్స్, పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, వారు చేస్తున్న విధులు, పని తీరు అని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధి భౌగోలిక పరిస్థితులు, ఈ ప్రాంతం ఉన్న మావోయిస్టుల, కుటుంబ సభ్యుల వివరాలు, సానుభూతి పరుల వివరాలు, ఇక్కడ ఉండే ప్రజల గురించి, గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి లా అండ్ ఆర్డర్, పొలిటికల్ సమస్యలు, రౌడీ షీటర్స్, సస్పెక్ట్ షీట్స్ వివరాలు ఎస్ఐ ని అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికల సంబంధించి ఎస్ఐ, సిబ్బంది గ్రామాలను సందర్శించి సమస్యత్మక గ్రామాలు, ట్రబుల్ మంగర్స్ గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలి . పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి గ్రామాలలోని ప్రజల సమస్యలు, పిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించడం జరుగుతుంది అదేవిదంగా ప్రజలతో మంచి సత్సంబంధాలు ఏర్పరచుకుని ప్రతిష్టమైన ఇన్ఫర్మేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడం జరిగింది అన్నారు. సిబ్బంది తమ విధులను అంకితభావంతో నిర్వహించాలని సూచించారు. అధికారులు మరియు సిబ్బంది ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకుని శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూసుకోవాలని, అక్రమ రవాణా పై పూర్తి నిఘా ఉంచి నియంత్రించాలని, ప్రతి గ్రామం సందర్శించాలి, విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ నిర్వహించాలి సూచించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలుద్దీన్, ఎస్ఐ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

పోషకుల సమావేశానికి హాజరైన ఎస్సీఈఆర్టీ ఢిల్లీ ప్రొఫెసర్

ముథోల్, డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం)
మండలంలోని రాజురా మండల ప్రజా పరిషత్ (ఎంపీపీఎస్) పాఠశాలలో శనివారం పోషకుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశాన్ని ప్రొఫెసర్ సుశీల్ కుమార్ తివారీ సందర్శించారు. ఈ సందర్భంగా వారు పోషకులతో సంభాషించారు. పిల్లలపై అనవసర లక్ష్యాలను రుద్దకూడదని వారిని స్వేచ్ఛగా ఎదగానీయాలని కోరారు. పాఠశాలలో జరిగిన పౌష్టికాహారా మేళ ను పరిశీలించారు. ఈ క్రమంలో 1వ తరగతి చదువుతున్న పిల్లలతో మాట్లాడుతూ.. వారిలో మమేకమై వారిని మాట్లడిస్తు, నవ్విస్తూ విద్య ప్రవేశ్ లక్ష్యాలను పరిశీలించారు. అనంతరం పిల్లలతో డ్రాయింగ్ వేయించారు. పాఠశాలలోని పరిశుభ్రతను, మధ్యహన భోజనాన్ని పరిశీలించారు. గ్రామస్తులు, పోషకులు సహకారాన్ని అభినందించారు. తెలంగాణ పోషక ఆహార పదార్థాలను మొలకెత్తిన విత్తనాలు, గుడాలు, శనగలు, పండ్లను రుచుచూసి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేసి ప్రధానోపాధ్యాయులు జెడ్ల రాజేశ్వర్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఆ నర్సయ్య, ఎస్సిఆర్టీ ఎస్ఇ ముత్తన్న, ఏఏపీసి చైర్మన్ సరస్వతి,విడిసి చైర్మన్ ప్రవీణ్, మాజీ సర్పంచ్ ముత్తగౌడ్,మాజీ ఎంపీటీసీ నర్సవ్వ పోతన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ గణితదినోత్సవం



ముథోల్, డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం)
గణిత శాస్త్ర రంగంలో తనకంటూ విశిష్టమైన స్థానాన్ని సాధించుకున్న మేధావి శ్రీనివాసా రామానుజన్ 137 వ జయంతి సందర్భంగా శనివారం ముథోల్ మండలంలోని రభింద్రా ఉన్నత పాఠశాలలో గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత రామానుజన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి రమణ రెడ్డి హాజరై మాట్లాడారు. ఆయన మాట్లాడుతూకేంబ్రిడ్జి యూనివర్సిటీ నుంచి 'బ్యాచ్‌లర్ ఆఫ్ సైన్స్ బై రీసెర్చ్' అవార్డును అందుకున్న గొప్ప వ్యక్తి భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాసరామానుజన్ అయ్యంగార్ అని కొనియడారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు రామానుజన్ జయంతి డిసెంబర్ 22 న జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సాయినాథ్, కరెస్పాండెంట్ రాజేందర్, చైర్మన్ భీంరావ్ దేశాయి డైరెక్టర్ పోతన్న యాదవ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

గణిత వైతాళికులకు.. అక్షరాంజలి

- నేడు గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి

నిత్య జీవితంలో వ్యవహారాలన్నీ లెక్కలతో ముడిపడి నవే.. చదువున్నా, లేకపోయినా.. అక్షరాలు వచ్చినా, రాకపోయినా.. మానవులంతా లెక్కలు వచ్చినవారే.. నెమలికి పింఛం.. పాముకు మణి.. సకల శాస్త్రాల కు గణితం నెత్తిమీద ఉంటాయని తెలుగులో మంచి పద్యం ఉంది.. విశ్వవిఖ్యాత గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని (డిసెంబర్ 22) పురస్కరించుకుని పలు యూనివర్సిటీలు, విద్యా సంస్థలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి... శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా 'ప్రభాత సమాచారం' ప్రత్యేక కథనం.

పుట్టిన తేదీలు, ఇంటి అవసరాలు, కాల నిర్ణయం, షాపింగ్ ఖర్చులు, ధరించే దుస్తుల కొలతలు.. ఇత్యాది అనేక విషయాలు లెక్కలు లేకుండా సాగవు. ఉదాహ రణకు ఒక విద్యార్థి చదివే సబ్జెక్టులను తీసుకుంటే భౌతికశాస్త్రం.. జీవశాస్త్రం, పదార్థాల పరిమాణాలు, ఫలితాలు తదితర అంశాలన్నీ లెక్కలు లేకుండా కనుగొనలేం. సాంఘికశాస్త్రంలో అక్షాంశాలు, రేఖాంశాలు, దేశాల విస్తీర్ణాలు తదితర అంశాలన్నీ లెక్కలతో కూడుకున్నవే. భాషలకు చెందిన సబ్జెక్టులలో లెక్క లు ప్రత్యక్షంగా కనబడకపోయినా పరోక్షంగా కనబడతాయి.. అదే వ్యాకరణం.. ఉదాహరణకు తెలుగులో ఒక పద్యాన్ని తీసుకుంటే ఆ పద్యపాదంలో ఎన్ని గణాలున్నాయి..? యతి ప్రాస ఎన్నో అక్షరానికి ఉంది తదితర విషయాలన్నీ లెక్క ప్రకారం జరిగేవిగా మనకు కనిపిస్తాయి..

గణిత శాస్త్రవేత్తలు..

ప్రపంచానికి భారతదేశం గణితంలో మంచి శాస్త్రవేత్తలను అదించిం ది. ఉదాహరణకు క్రీ.పూ. 540లో పైథాగరస్ కనిపెట్టిన పైథాగరస్ సిద్ధాంతం అంతకుముందు (క్రీ.పూ. 600సం.) మన భారతీయ గణితశాస్త్ర వేత్త బౌధాయనుడు ప్రతిపాదించినదే. ఇలా అనేక మంది భారతీయ శాస్త్రవేత్తలు అనేక గణిత సిద్ధాంతాలను ప్రతిపాదించారు. వారిలో కొందరు..

ఆర్యభట్ట..



బీజగణిత (అల్జీబ్రా) పితామహుడిగా పేరొం దిన ఆర్యభట్ట సంక్షిప్తమైన గణిత అంశాల ను ప్రతిపాదించడమే కాకుండా వాటిని ఉపయోగించాడు. వృత్తపరిధికి, వ్యాసానికి గల నిష్పత్తిని 'పై'తో సూచించాడు.



భాస్కరాచార్యుడు..

సున్నాతో భాగితమయ్యే ఏ సంఖ్య అయినా అనంతమేనని (ఇన్ఫినిటీ) తొలిసారి ప్రకటించాడు భాస్కరాచార్య. లీలావతి, బీజగణితం, గోళాధ్యాయ, గ్రహగణిత అనే భాగాలతో కూడిన సిద్ధాంత శిరోమణి గ్రంథాన్ని రచించాడు.

బ్రహ్మగుప్తుడు..

ఈయన బ్రహ్మస్ఫూట సిద్ధాంతాన్ని పుస్తకంగా వెలుగులోకి తెచ్చాడు. శూన్యాన్ని (0) ఒక అంకెగా గుర్తించిన తొలి పుస్తకం అదే అంటారు.. గణిత సూత్రాలను పదాలతో (ఈక్వేషన్లతో) కాకుండా గుర్తులతో చూపాడు.

శ్రీనివాస రామానుజన్..

శ్రీనివాస రామానుజన్ గణిత మాంత్రికుడు. ఆయన సుమారు 400 సిద్ధాంతాలను ప్రతిపాదించాడు. అత్యంత క్లిష్టమైన గణిత సూత్రాలను రాశాడు. 1729ని రామానుజన్ నంబర్‌గా పిలుస్తారు.. ఆ సంఖ్యకు అనేక భాష్యాలు చెప్పాడాయన.

1729 : రామానుజన్ అనారోగ్యంతో ఉన్నప్పుడు మరో గణిత శాస్త్రజ్ఞుడు జాన్ ఎడెన్ సర్ లిటిల్ వుడ్ 1729 నంబరుగల కారులో పరామర్శించడానికి వచ్చాడు. తీవ్ర అనారోగ్యంతో ఉండి కూడా రామానుజన్ ఆ సంఖ్య రెండు సంఖ్యల ఘనముల మొత్తంగా రాయవచ్చని చెప్పాడు. అదే విధంగా మూడు ప్రధాన సంఖ్యల లబ్ధంగా కూడా రాయవచ్చని కూడా చెప్పారు.

$10\times10\times10+9\times9\times9= 1729$

$12\times12\times12+1\times1\times1=1729$

$7\times13\times19=1729$

$19\times91=1729$

శకుంతలాదేవి..

ఈమెను మానవ గణన యంత్రం అని పిలుస్తారు.. ఈమె 7,686,369,774,870×2,465,099, 745,779 అనే సమస్యను 28 సెకన్లలో చేసి 17,947,668, 177,995, 426, 462,773,730గా జవాబు చెప్పి ప్రపంచాన్ని ఆశ్చర్య పరిచి 1995లో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించారు.

లెక్కలు ఎవరికి అవసరం..

లెక్కలు అందరికీ అవసరమే. తమకు ఉన్న అవసరం ఏ లక్కలతో ఉందో తెలుసుకుని ప్రతి ఒక్కరూ ఆయా లెక్కలను నేర్చు కోవాలి. కొందరు నేర్చుకోవడం ద్వారా, కొందరు స్వానుభవం ద్వారా, వృత్తిరీత్యా, ప్రతి ఒక్కరు లెక్కలను ఏదో రూపంలో నేర్చుకుం టున్నారు. వాటితో తమ జీవితాలను అభివృద్ధి చేసుకుంటున్నారు.

గణితంలో ఎలా తర్ఫీదు పొందాలంటే..

విద్యార్థి దశ నుంచి గణితం అవసరం ఎంతో ఉంది.. విద్యావంతులయ్యాక పలు పోటీ పరీక్షలకు సిద్ధం కావలసి ఉంటుంది.. పోటీ పరీక్షలన్నీ సహజంగా గణితంలోని ప్రాథమిక అంశాలను ఆధారంగా చేసుకుని సమస్యలను ఇస్తాయి.. నేర్చుకునేటప్పుడు కష్టంగానే అనిపిస్తుంది.. విసుగు, నిరుత్సాహం కలిగినా అలవాటు చేసుకుంటే నెమ్మదిగా ఉత్సాహాన్నిచ్చే గుణం గణిత అంశాలకుంది.

పాఠశాలల విద్యార్థులైతే..

- పాఠశాల విద్యార్థులు సులభంగా నేర్చుకునేందుకు భిన్నమైన వివరణలతో, వివిధ రకాల ఉదాహరణలతో ఉన్న పాఠ్యాంశాలను క్షుణ్ణంగా చదవడానికి ప్రయత్నించాలి. అలా చదివినప్పుడు సహజంగా చాలా అంశాలు సందేహాలను కలిగిస్తాయి. సందేహం రావడమే గణితంలో పురోగమించడానికి వీలు కలిగిస్తుంది. వచ్చిన సందేహాలను నివృత్తి చేసుకునే మార్గంలో మెదడు మరింత చురుగ్గా పనిచేసేందుకు వీలు కలుగుతుంది.
- ఉపాధ్యాయుడు ఒక మోడల్ వివరించిన తరువాత ఆ పద్ధతిలో వచ్చే సమస్యలను సాధించడానికి విద్యార్థి తనంతట తానుగా నేర్చుకుంటూ ముందుకెళ్లాలి.
- సమస్యలను సాధించడంలో ముందుండాలనే ఆలోచన విద్యార్థిలో కలగాలి..
- తన స్నేహితుడు చేసిన లెక్కల్ని తనెందుకు చేయలేక పోతున్నాడో తనను తాను ప్రశ్నించుకుని ఆ లోపాలను సరిదిద్దుకునేందుకు ప్రయత్నాలు చేయాలి.

ప్రతిభా పరీక్షలు ఎన్నో..

విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు పలు సంస్థలు కృషి చేస్తున్నాయి. 'రామానుజన్ మాథ్స్ అకా డమీ' ప్రతి సంవత్సరం విద్యా సంస్థలలో ప్రతి భా పరీక్షలు నిర్వహిస్తోంది. ఇందులో పాల్గొనాలంటే ఆ విద్యా సంస్థ నుంచి కనీసం 200 మంది విద్యార్థు లు పరీక్షకు హాజరుకావాలి. ప్రతిభా పరీక్ష జిల్లా, రాష్ట్ర స్థాయిలోనూ రెండు దశలలో జరుగుతుంది.

ఇంటెల్ సంస్థ నిర్వహించే ఐఆర్ఐఎస్ : ఇది 9, 10, 11, 12 తరగతుల విద్యార్థులకు నిర్వహిస్తారు. విద్యార్థి స్వయంగా తాను రూపొందించిన ఇన్నోవే టివ్ అంశాన్ని ఆగస్టు 31లోపు ఇంటెల్ సంస్థ కు పంపిస్తే సరిపోతుంది. ఈ విధంగా తమకు చేరిన వాటిలో అత్యుత్తమంగా కనిపించిన వాటిని ఎంపిక చేసి సదరు విద్యార్థికి మూడు దశల ఇంటరాక్షన్ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఇవి ప్రాంతీయంగా, జాతీయంగా, అంతర్జాతీయంగా ఒకదాని తరువాత మరొకటి నిర్వహిస్తారు. ఇందులో విజయం సాధిం చిన విద్యార్థికి చైల్డ్ సైంటిస్ట్ అవార్డు, నోబెల్ లారెట్స్ ఇంటరాక్ట్ అత్యంత విలు వైన అన్ని విలువలు కలిగిన కంప్యూటర్, సుమారు 30 లక్షల వరకు ప్రైజ్‌మనీ, ఈ ప్రాజెక్టుకు మార్కెటింగ్ పెంచడం తదితర అవకాశాలు చేకూరతాయి. దీనికి భారతదేశం నుంచి ప్రతి సంవత్సరం సుమారు 2వేల ప్రాజెక్టులు వెళతాయి. 2004లో విశాఖ విద్యార్థి పుట్టా సందీప్ జాతీయ స్థాయి వరకు వెళ్లాడు.

పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేవారు..

- గణితశాస్త్రంలో పలు అంశాలు ఒకదానితో ఒకటి అవినాభావ సంబంధం కలిగి ఉంటాయి.. ఒకటి నేర్చుకుంటే అది మరొకటి నేర్చుకోవడానికి ఉపయోగపడుతుంది.
- ప్రతి రోజు కనీసం గంట చొప్పున ప్రాథమిక విషయాల నుంచి సాధన చేయాలి..
- లెక్కలు నేర్చుకునేటప్పుడు ముందుగా ఆ లెక్కలోని అంశాలను సంఖ్యలను విడివిడిగా గుర్తించాలి.
- సంఖ్యలను ఆర్డర్ మార్చి రాసుకోవాలి.
- సంఖ్యలను కలపడం (+), తీసివేయడం (-), గుణించడం (×), భాగించడం (÷), ఏది అవసరమో గుర్తించి చేయాలి.
- అవసరమైతే సంఖ్యలను వివిధ రకాలుగా విడగొట్టాలి. ఉదాహరణకు కారణాంకాలుగా విభజించడం.
- అవసరమైన భిన్నాలను, వాటికి సమానమైన దశాంశ భిన్నాలను కావలసిన విధంగా మార్చుకోవడం వంటివి చేయాలి.
- స్వయం శిక్షణలో చిత్తు పుస్తకం, రిఫరెన్స్ పుస్తకాలను తప్పనిసరిగా ఉపయోగించాలి. రిఫరెన్స్ పుస్తకాలను ఉపయోగించడం వలన సమస్యను భిన్న కోణాల్లో ఆలోచించే స్థాయి పెరుగుతుంది.
- భిన్నాలు, చతుర్విధ ప్రక్రియలు (+, -, ÷, ×), చక్రవడ్డీ, బారువడ్డీ, నిష్పత్తులు, నిజ జీవితానికి అన్వయించుకుంటూ చేసే సాధన చాలా సులభంగా ఉంటుంది.
- సిద్ధాంతాలను బట్టీ పట్టడం మానివేయాలి. ఒక సిద్ధాంతాన్ని ఉపయోగించి వీలైనన్ని సమస్యలు సాధించడం ద్వారా మంచి ఉపయోగం ఉంటుంది.

సూపర్ 30 ఆనందకుమార్

ఐఐటీ చదవాలన్నది చాలా మంది విద్యార్థుల కల. సామాన్యులకు కష్టసాధ్యమయ్యే ఈ కలను సార్థకం చేసుకోవాలంటే ఆర్థికంగా సపోర్టు అవసరం. అయితే దీన్నొక యజ్ఞంగా భావించారు బీహార్‌కు చెందిన ఆనందకుమార్. సూపర్ 30 అన్న కాన్సెప్టుతో పేదింటి పిల్లలకు లెక్కల్లో తర్ఫీదునిచ్చి విజయానికి మారుపేరుగా నిలిచారు. ఆయన స్థాపించిన రామానుజన్ స్కూల్ ఆఫ్ మేథమెటిక్స్ పదేళ్లలో 300 మందికి శిక్షణనిచ్చి 263 మందిని ఐఐటీయన్లను చేసింది. ఇంటర్నేషనల్ మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో సత్తా చాటుతున్న చైనా దేశ అధికారక టీవీ ఛానల్ ఇటీవల ఆయనను ఇంటర్వ్యూ చేసింది. చైనా దేశం ప్రాథమిక విద్యను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. పన్నెండేళ్లలో ఇంటర్నేషనల్ మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో పదిసార్లు మొదటి స్థానంలో, రెండు సార్లు ద్వితీయ స్థానంలో చైనా నిలవడానికి ఇదే కారణమని భారతదేశం ఈ దిశగా ఎదగడానికి చాలా కృషి చేయాల్సి ఉంటుందని ఆనంద్ చెబుతున్నారు.

మ్యాథ్స్ ఒలింపియాడ్ : ప్రతి సంవత్సరం అంతర్జాతీయ మ్యాథ్స్ ఒలింపియాడ్ నిర్వహిస్తారు. ఇందులో విజేతలకు బంగారు, కాంస్య, రజత పతకాలను అందజేస్తారు. ఇది మూడు దశలలో ఉంటుంది. రీజనల్, నేషనల్, ఇంటర్నేషనల్ స్థాయిలలో జరుగుతుంది. వివరాలకు రీజనల్ మ్యాథ్స్ ఒలింపియాడ్‌ను నెట్‌లో తెలుసుకోవచ్చు.

రాష్ట్ర స్థాయి పోటీలలో

ప్రథమ స్థానమే లక్ష్యం రాణించాలి

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల, డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం)
సి.ఎం. కప్ -2024 పోటీలు జిల్లా స్థాయిలో ముగిసినందున ఎంపికైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలలో రాణించి ప్రథమ స్థానంలో నిలువాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సి.ఎం. కప్-2024 పోటీలలో భాగంగా జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో చేపట్టిన జిల్లా స్థాయి పోటీల ముగింపు కార్యక్రమంలో గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్పర్సన్ కొట్నాక తిరుపతి, జిల్లా యువజన క్రీడా అధికారి కీర్తి రాజ్వీరు, ఎస్.సి. కార్పొరేషన్ ఈ.డి. దుర్గాప్రసాద్, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్ రెడ్డి, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ఖన్, జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సి.ఎం. కప్ - 2024 పోటీలలో జిల్లాలో గ్రామ, మండల, మున్సిపల్ స్థాయిలను దాటి జిల్లా స్థాయి పోటీలలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 27వ తేదీ నుండి జనవరి 2, 2025వ తేదీ వరకు జరుగనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో రాణించి ప్రథమ స్థానమే లక్ష్యంగా కృషి చేయాలని అన్నారు. సి.ఎం. కప్-2024లో భాగంగా ఈ నెల 7, 8 తేదీలలో గ్రామ స్థాయి, 10 నుండి 12వ తేదీ వరకు మండల, మున్సిపల్ స్థాయి, 16 నుండి 21వ తేదీ వరకు జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. వివిధ క్రీడా అంశాలకు సంబంధించి కార్యచరణ ప్రకారం పోటీలు నిర్వహించడం జరిగిందని, జిల్లాలోని సాంఘిక సంక్షేమ పాఠశాలలు, వసతిగృహాలు, వెనుకబడిన తరగతులు, గిరిజన, మైనార్టీ సంక్షేమ పాఠశాలలు, వసతిగృహాలు, ఎం.జె.పి., మోడల్, కస్తూరిభా గాంధీ విద్యాలయాలలోని ఆసక్తి గల విద్యార్థినీ, విద్యార్థులు, జిల్లా క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొన్నారని తెలిపారు. క్రీడా పోటీల నిర్వహణ కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని, జిల్లాలో పోటీల విజయవంతం చేయడంలో జిల్లా అధికారుల కృషి అభినందనీయమని అన్నారు. జిల్లా స్థాయి పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభతో శిక్షకులతో కలిపి దాదాపు 450 మంది క్రీడాకారులు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. క్రీడా రంగ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం క్రీడా విశ్వవిద్యాలయం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటుందని, గ్రామీణ స్థాయిలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని గుర్తించి మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో పాల్గొనేలా ప్రోత్సహించడం జరుగుతుందని, తెలంగాణ రాష్ట్ర క్రీడాకారులు ఒలంపిక్స్లో పాల్గొనేలా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. క్రీడలతో ఆరోగ్యంగా ఉ ఒడడంతో పాటు విద్య, ఉపాధి రంగాలలో రాణించేందుకు ఏకాగ్రత పెంపొందుతుందని, జీవితంలో ఎంచుకున్న ఉన్నత స్థానానికి ఎదిగేందుకు దోహదపడుతుందని అన్నారు. క్రీడాకారులు గెలుపు, ఓటములను సమానంగా తీసుకుని క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు. అనంతరం జిల్లా స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు ధృవపత్రాలు అందజేశారు.

పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ జూమ్ వీడియో కాల్ ద్వారా క్రీడాకారులు, శిక్షకులు, ప్రజలతో మాట్లాడుతూ జిల్లాలో క్రీడా రంగ అభివృద్ధికి అధికార యంత్రాంగంతో కలిసి కృషి చేస్తామని, ఇందులో భాగంగా ఇండోర్ స్టేడియం ఏర్పాటు, అవసరమైన క్రీడా సామాగ్రి సమకూర్చడం, ఇతర క్రీడాభివృద్ధి చర్యలకు ఎం.పి. నిధుల నుండి సహకరిస్తామని తెలిపారు. ప్రభుత్వం గ్రామ స్థాయి క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు సి.ఎం. కప్ -2024 పోటీలు నిర్వహిస్తుందని, త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో క్రీడాకారులు అత్యుత్తమ ప్రదర్శనతో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఒలంపిక్స్ సంఘం కార్యదర్శి రఘునాథరెడ్డి, కోశాధికారి కనపర్తి రమేష్, సంబంధిత అధికారులు, శిక్షకులు, క్రీడాకారులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ఆదిలాబాద్, డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం)
తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా కేంద్రం లోని టీఎన్జీవో సెంట్రల్ గార్డెన్‌లో శనివారం సాయంత్రం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ శ్యామలా దేవి హాజరై చిన్నారులతో కలసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను నిర్వహించడం జరుగుతుందనీ, నియోజక వర్గానికి 2 లక్షల రూపాయలు అందించడం జరిగిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి రాజాలింగు, డిపిఆర్ఓ తిరుమల, టీఎన్జీవో అధ్యక్షులు అశోక్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ వర్ణ, అధ్యక్షులు ఐనొక్, జయంత్ కుమార్, రాకేష్ పాస్టర్, చంద్రశేఖర్, సురేష్, సాంసన్, సాంసన్,జోయెల్, సుధకర్, సతీష్, సామ్యేల్, సాగర్ జాన్ గాబ్రియేల్, అజ్జు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలు

జయప్రదం చేయండి

ఆదిలాబాద్, డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం)
సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని సుందరయ్య భవనంలో మహాసభలను సంబంధించిన ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ.. ఉద్యమాల దిక్సూచి, పోరాటాల సారధి, కష్టజీవుల గొంతు సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభలు జనవరి 25-28 తేదీల్లో సంగారెడ్డి పట్టణంలో జరుగనున్నట్లు తెలిపారు. నిరంకుశంగా పాలించిన బిఆర్ఎస్‌ను ఓడించి ఆరు గ్యారంటీలను నమ్మి కాంగ్రెస్ ను గెలిపిస్తే ప్రభుత్వం మారింది తప్ప ప్రజల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. ఒకటి రెండు గ్యారంటీలను అరకొరగా అమలు చేసి చేతులు ఎత్తేసే పని రాష్ట్ర ప్రభుత్వం పెట్టుకున్నదని విమర్శించారు. కార్మికులు, కాంట్రాక్టు ఉద్యోగులు, రుణమాఫీ కానీ రైతులు ఇలా క్రమంగా అన్ని వర్గాల ప్రజల్లో కాంగ్రెస్ పాలన పట్ల వ్యతిరేకత పెరుగుతుందని అన్నారు. అంబానీ, ఆదానిల సర్కార్‌గా మారిన మోడీ ప్రభుత్వం కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అంబానీ, అదానీల సర్కార్ గా మారిందని హెద్దేవా చేశారు. నిత్యవసర సరుకుల ధరలు, పెట్రోల్, గ్యాస్ ధరలు సామాన్యునికి అందకుండా చేసి, కార్పొరేట్లకు లాభాలు చేయడమే పనిగా పెట్టుకున్నదన్నారు. ప్రజల వ్యతిరేకతను పక్కదారి పట్టించడానికి మతవిద్వేషాలు రెచ్చగొట్టి పాలించడం నేర్చుకున్నదన్నారు. అందులో భాగమే పార్లమెంట్ లో అమిత్ షా అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలకు ఆర్థిక, హార్దిక సహాకారం అందించి జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లంక రాఘవులు, తొడసం భీంరావు, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ ఆశన్న, ఆర్.మంజుల, ఆర్.సురేందర్ పాల్గొన్నారు.

బ్యాంకు సిబ్బందిపై ఫిర్యాదు

ఖాతా నుంచి డబ్బులు మాయం చేశారని రైతు ఫిర్యాదు

బేలా, డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం)
బ్యాంకు సిబ్బంది తన ఖాతా నుంచి డబ్బులు మాయం చేశారని బేలా మండలంలో మనియార్‌పూర్ గ్రామానికి చెందిన రైతు ఆత్రం రాందాస్ శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాలిలా ఉన్నాయి. రాందాస్ ఈ ఏడాది ఆగస్టు నెల 28 రోజున బేలా మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకుకు వెళ్లి, తనకు తన సొంత ఖాస్తనుంచి 50,000 కావాలని రసీదు రాసి ఇచ్చారు. సదరు ఖాతా దారుకు అకౌంటెంట్ 50,000 రావని, 20వేల రూపాయలు అయితే ఇవ్వచ్చని అందుకు వేరే రసీదు రాయాలని చెప్పి, ముందుగా 50 వేల కోసం రాసి ఇచ్చిన రసీదును తిరిగి ఇవ్వకుండా తన వద్దనే ఉంచు కున్నారు. అనంతరం 20వేల రసీదు రాయించుకొని ఆ డబ్బులు డ్రా చేసి ఖాతాదారునికి అందజేశారు. రైతు ఇది గమనించుకోలేకపోయారు. మరోసారి తన ఖాతాలో ఉన్న 50వేల కోసం రెండు రోజుల క్రితం బ్యాంకుకు వెళితే అసలు ఖాతాలో డబ్బులు లేవని, సదరు అకౌంటెంట్ రైతుకు తెలియజేశారు. దీంతో తన ఖాతాలో డబ్బులు ఏమయ్యా యని ఆరా తీస్తే ఆగస్టు 28న తాను ముందుగా రాసిచ్చిన 50వేల రసీదు పై అదే రోజు డబ్బులు డ్రా చేసినట్లు స్టేట్మెంట్లో చూపిస్తుందని వారికి మొరపెట్టుకున్నారు. అదే రోజు 20వేలు, 50 వేలు డ్రా చేసినట్లు స్టేట్ మెంట్ లో ఉందని పేర్కొన్నారు. పోలీసులు విచారణ చేసి న్యాయం చేయాలని కోరారు.

రేండ్లగూడ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్

జన్నారం, డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం)
మండలంలోని రేండ్లగూడ యుపిఎస్ ప్రభుత్వ పాఠశాలలో శనివారం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులు వివిధ రకాల ఆహార పదార్థాలను ఇంటి వద్దనే వండుకొని తీసుకువచ్చి పాఠశాలలో ప్రదర్శించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు విమల తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం సూచనల మేరకు"మన బడిలో ఆహారోత్సవం"లో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించామన్నారు. పిల్లలకు ప్రతి రోజూ తప్పక టిఫిన్ చేయించి పాఠశాలకు పంపాలని సమతౌల్యం ఆహారం ఆవశ్యకత తెలిపారు. సమతుల్య ఆహారం పై చక్కటి పాట పాడి వినిపించారు. ఉపాధ్యాయ బృందాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు సన్మా నించారు. ఉపాధ్యాయులు విమల, సుజాత.శ్రీలత మంజుల రోజా, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బాదంపల్లి పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్..

మండలంలోని బాదంపల్లి జడ్పీ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. శనివారం ఉదయం ఆ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులు తయారుచేసిన వివిధ ఆహార పదార్థాలను ఫుడ్ ఫెస్టివల్లో ప్రదర్శించారు. పాఠశాల హెచ్‌ఎం జాడి ప్రభాకర్, తదితరులు పాల్గొని వాటిని రుచి చూశారు.. విద్యార్థులను అభినందించారు.

ఈ లక్షణాలుంటే.. అధిక కొలెస్ట్రాల్ కావొచ్చు!

(ప్రభాత సమాచారం)

మారిన ఆహార అలవాట్లు, అధిక కొవ్వులు ఉండే ఫ్యాటీ ఫుడ్, జంక్ ఫుడ్ తింటుండటంతో చాలా మందిలో అధిక కొలెస్ట్రాల్ సమస్య తలెత్తుతోంది. ఇది ఊబకాయానికి, గుండె జబ్బులకు దారి తీస్తోంది. అయితే చాలా మంది తమలో కొలెస్ట్రాల్ స్థాయిలు ఎక్కువగా ఉంటున్నట్టు గుర్తించలేరు. ఏదైనా తీవ్రమైన ఆరోగ్య సమస్య తలెత్తి, పరిస్థితి ఇబ్బందికరంగా మారిన తర్వాత గుర్తించడంతో ఫలితం లేకుండా పోతోంది. అయితే రాత్రి 10 గంటల తర్వాత కనిపించే కొన్ని లక్షణాల ద్వారా కొలెస్ట్రాల్ సమస్యను గుర్తించవచ్చని నిపుణులు చెబుతున్నారు.

- ముఖ్యంగా రాత్రిపూట నిద్రకు ముందు కనిపించే కొన్ని లక్షణాలు
- వీటిని గుర్తిస్తే వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచిస్తున్న ఆరోగ్య నిపుణులు

ఛాతీలో నొప్పి..

రక్తంలో అధిక కొలెస్ట్రాల్ ఉన్నవారిలో రాత్రి పడుకున్నాక ఛాతీలో నొప్పిగా అనిపిస్తుంటుందని నిపుణులు చెబుతున్నారు. గుండెకు రక్తాన్ని సరఫరా చేసే నాళాల్లో కొలెస్ట్రాల్ అడ్డుపడటం వల్ల రక్త సరఫరా తగ్గిపోయి
ఇబ్బంది ఏర్పడుతుందని వివరిస్తున్నారు. ఛాతీలో పట్టేసినట్టు ఉండటం, నొప్పిగా అనిపించడం, ఏదో బరువు పెట్టినట్టుగా ఉండటం దీని లక్షణాలు అని చెబుతున్నారు. ఒక్కోసారి ఇది గుండెపోటుకు దారితీయవచ్చని... అందువల్ల ఇబ్బంది ఎక్కువగా ఉంటే వెంటనే ఆస్పత్రికి వెళ్లాలని సూచిస్తున్నారు.

శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది అనిపించడం..

గుండె రక్తనాళాల్లో కొలెస్ట్రాల్ అడ్డంకుల వల్ల గుండె శరీరానికి రక్తాన్ని సరిగా సరఫరా చేయలేకపోతుంది. దీనివల్ల శరీర కణాలకు సరిగా ఆక్సిజన్ అందదు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా అనిపిస్తుంది. ముఖ్యంగా పడుకుని ఉన్నప్పుడు తరచూ శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది అనిపించడం, లేచి కూర్చుని శ్వాస పీల్చుకోవడం వంటివి జరుగుతుంటే... వీలైనంత త్వరగా వైద్యులను సంప్రదించాలని నిపుణులు సూచిస్తున్నారు.

రాత్రిపూట అలసట, తీవ్ర నీరసం...

ఇది కూడా 'కొలెస్ట్రాల్'అడ్డంకులతో గుండె రక్తాన్ని సరఫరా చేయడానికి ఎక్కువ పనిచేయాల్సి రావడం వల్ల వచ్చే సమస్య. శరీర కణాలకు ఆక్సిజన్, పోషకాలు సరిగా అందక... శరీరం నీరసించిపోతుంది. ముఖ్యంగా రాత్రి నిద్రపోయిన సమయంలో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. రోజంతా పెద్దగా కష్టపడకపోయినా కూడా రాత్రి నీరసంగా ఉంటుంటే... కచ్చితంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

తల తిప్పుతున్నట్టుగా, నొప్పిగా ఉండటం..

మెదడుకు రక్తాన్ని సరఫరా చేసే సూక్ష్మ నాళికలలో కొలెస్ట్రాల్ అడ్డుపడటం వల్ల ఈ సమస్య వస్తుంది. మెదడుకు రక్తం సరిగా సరఫరా కాకపోవడంతో.. తలతిప్పుతున్నట్టుగా, నొప్పిగా ఉం టుంది. ఒకవేళ దీనితోపాటు ఛాతీలో నొప్పి, శ్వాస తీసుకో వడంలో ఇబ్బంది అనిపించడం వంటి లక్షణాలు కూడా ఉంటే... వెంటనే వైద్యులను సంప్రదించాలని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

కాళ్లు, చేతుల్లో తిమ్మిర్లు, జలదరింపులు..

శరీరంలో రక్త సరఫరా సరిగా లేనప్పుడు... కాళ్లు, చేతుల్లో తిమ్మి ర్లు, జలదరింపులు వంటి ఇబ్బందులు తలెత్తుతాయని... రక్తనాళా ల్లో కొలెస్ట్రాల్ అడ్డంకులే దీనికి కారణమని నిపుణులు చెబుతు న్నారు. ముఖ్యంగా రాత్రిపూట తరచూ ఈ సమస్య కనిపిస్తుంటే... కొలెస్ట్రాల్ పరీక్షలు చేయించుకోవాలని సూచిస్తున్నారు.

మెగా ప్రయోగం

చిరంజీవి సినిమా అంటే.. అందమైన ఇద్దరు హీరోయిన్లుండాలి. అదిరిపోయే బీట్ ఉన్న పాటలుండాలి. అదరహొ అనిపించే స్టెప్పులుండాలి. మెగా టైమింగ్‌కి తగ్గట్టు డైలాగులుండాలి.. ఈవన్నీ ఉంటేనే అది చిరంజీవి సినిమా. కానీ మెగాస్టార్ ఇవేమీ లేకుండా ప్రయోగాత్మక సాహసానికి సిద్ధమవుతున్నారని సమాచారం. ప్రస్తుతం చిరంజీవి 'విశ్వంభర' చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా మే 9న విడుదల కానుంది. ఆ తర్వాత అనిల్ రావిపూడి సినిమా ఉంటుంది. ఆ తర్వాత 'దసరా'ఫేం శ్రీకాంత్ ఓదెల సినిమా చేస్తారు చిరంజీవి. ఈ సినిమా విషయంలోనే చిరంజీవి ప్రయోగం చేయనున్నారని తెలుస్తున్నది. ఈ సినిమా కమల్‌హాసన్ 'విక్రమ్' తరహాలో ఉంటుం దట. ఇందులో ఫైట్లు తప్ప డాన్సులు, హీరోయిన్లతో ఆటపాటలు, కామెడీ ఇలాంటివేం ఉండవంట. చిరు క్యారెక్టర్ చాలా ఇంటెన్స్‌గా ఉంటుందని, మెగా అభిమానులు పండుగ చేసుకునేలా క్యారెక్టరైజేషన్ ఉంటుందని సమాచారం.

అచితూచి సంయుక్త మీనన్ సినిమాలు

ఇండస్ట్రీలో 90శాతం సక్సెస్ రేట్ ఉన్న కథానాయిక సంయుక్త మీనన్. రాశి కన్నా వాసి ముఖ్యమన్నట్టు అచితూచి సినిమాలను ఎంచుకుంటూ ముందుకెళ్తున్నది ఈ మలయాళ మందారం. ప్రస్తుతం సౌత్‌లో అన్ని భాషలూ కలిపి ఓ అరడజను సినిమాలు ఈ అమ్మాయి చేతిలో ఉన్నాయి. ఇదిలావుంటే.. ఇటీవలే ఓ తెలుగు సినిమాకు ఈ ముద్దుగుమ్మ పచ్చజెండా ఊపేసిందట. పైగా అది లేడీ ఓరియెంటెడ్ సినిమా అని సమాచారం. రాజేష్ దండా నిర్మిస్తున్న ఈ చిత్రానికి యోగి దర్శకుడు. ఈ సినిమాకు 'రాక్షసి' అనే టైటిల్‌ని అనుకుంటున్నారట. ఫిల్మ్‌ఛాంబర్‌లో ఈ టైటిల్‌ని రిజిస్టర్ కూడా చేయించినట్టు తెలుస్తున్నది. ఇందులో సంయుక్త పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనుందని వినికిడి. పేరుకు తగ్గట్టే వైల్డ్‌గా ఈ పాత్ర బిహేవ్ చేస్తుందట. అందుకే ఈ కథకు 'రాక్షసి' అనే టైటిల్ అనుకుంటున్నారు. ఈ సినిమా నిర్మాణంలో కూడా సంయుక్త భాగస్వామిగా ఉంటారని తెలుస్తున్నది.

- హోటళ్లు, రెస్టారెంట్లలో కుళ్లిన భోజనంపై ఘుమఘుమలాడే రసాయనాలు
- నిబంధనలు పాటించని హోటళ్లు, రెస్టారెంట్ల నిర్వాహకులు
- రోజుల పాటు ఫ్రిజ్లో మాంసం నిల్వలు
- వినియోగించిన నూనె మళ్లీ మళ్లీ వాడకం
- అనారోగ్యం బారిన పడుతున్న జనం
- నామమాత్రపు తనిఖీలు, జరిమానాలకే పరిమితమవుతున్న అధికారులు

బిర్యానీ మాటున బీమారి..!

(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

సరదాగా, వీకెండ్లో కుటుంబీకులు, స్నేహితులతో బిర్యానీ తిందామని రెస్టారెంట్, హొటల్కు వెళ్లామనుకునే వారు ఒక్క క్షణం ఆలోచించండి. పైన పటారం.. లోన లోటారం అన్న చందంగా మారింది జిల్లాలోని పలు హొటళ్లు, స్వీటాపుల పరిస్థితి. ఇందుకు అధికారులు తాజా తనిఖీల్లో బయటపడిన కల్తీకారక ఆహారపదార్థాలే నిదర్శనం, మిరిమిట్లు గొలిపే విద్యుత్ కాంతులు, అదాలతో అలంకరణ, గార్డెన్, రెస్టారెంట్కు వెళితే ఆకర్షించేలా వెయిటర్ డ్రెస్ కోడ్ చూసి చాలా బాగుందనుకునే వారికి అక్కడి కిచెనన్ను చూస్తే విస్తుపోవాల్సిందే. ధనార్జనే ధ్యేయంగా నిర్వాహకులు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఇలాంటి వారిపై కఠినంగా వ్యవహరించాల్సిన ఫుడ్సేఫ్టీ అధికారులు నామ్కే వాస్తే జరిమానాకే పరిమితమవుతూ 'మామూలు'గా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. బతకటానికి తిండి తింటాం మనం. కానీ, తింటే బతకలేమని తెలుస్తోంది నేడు. ఇందుగలదు.. అందు లేదన్న సందేహం వలదు.. అన్న చందంగా నేడు ఆహార పదార్థాల్లో కల్తీ, నకిలీలతో ప్రజారోగ్యం దెబ్బతింటోంది. బ్రాండెడ్లను పోలిన విధంగా నకిలీలను తయారు చేస్తున్నారు. కల్తీ వస్తువులతో చేసిన ఆహారాన్ని అంటగడుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. జిల్లా కేంద్రంలో ఇటీవల ఫుడ్ సేఫ్టీ టాస్క్ఫోర్స్ అధికారుల తనిఖీల్లో విస్తు పోయే కల్తీకారక ఆహార ఉత్పత్తులు, కాలం చెల్లిన మసాలాలు, కిచెన్ షెడ్లో అపరిశుభ్రత బయటపడింది. అయితే హొటళ్లు, రెస్టారెంట్లు, స్వీట్ షాపుల్లో ఇలాంటి పరిస్థితి నిత్యకృత్యమే అయినప్పటికీ తనిఖీలు చేస్తే తప్పా బయట పడటం లేదు. ఈ విషయాలు తెలియని వినియోగదారులు అక్కడికి వెళ్లి కల్తీ ఆహారంతిని ఆస్పత్రుల పాలవుతున్నారు. జిల్లా కేంద్రమే కాకుండా జిల్లాలోని దాదాపు అన్ని హొటళ్లు, రెస్టారెంట్లు, ఫాస్ట్ఫుడ్ సెంటర్లలోనూ ఇదే పరిస్థితి. కిచెన్ లోకి వెళితే.. ముక్కు మూసుకోవాల్సిందే జిల్లాలోని పలు హొటళ్లు, రెస్టారెంట్లకు సంబంధించి కిచెన్లలోనికి వెళితే దుర్గంధం కారణంగా జిల్లా కేంద్రంలో అధికారులు గుర్తించిన కుళ్లిన మాంసం, ఆహార పదార్థాలు ముక్కుమూసుకోవాల్సిందే. ఫ్రిజ్లో నిల్వ ఉండే మాంసం, ఇతర కుళ్లిన పదార్థాలను చూస్తే ఇంకో సారి హొటల్కు వెళ్లాలనే ఆలోచన కూడా రాదు. కుళ్లిపోయిన అల్లంవెల్లుల్లి, వారానికోసారి తయారు చేసే మాసాలా క్రీతో పాటు తదితర నాసిరకం పేస్టులను వినియోగిస్తున్నారు. వాటి నుంచి దుర్గంధం రాకుండా కెమికల్స్ చల్లుతున్నారు. జిల్లా కేంద్రంలో టాస్క్ ఫోర్స్ ఫుడ్సేఫ్టీ అధికారులు పలు హొటళ్లను తనిఖీ చేయగా పలు విషయాలు బయటపడ్డాయి. చాలా హొటళ్లలో బిర్యానీ చేసిన తర్వాత మిగిలిపోతే అందులోని ముక్కలను తీసి మరుసటి రోజు వేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. వాసన రాకుండా, ఘుమఘుమలాడేలా అందులో టెస్టింగ్ పౌడర్, ఇతర రసాయనాలను కలుపుతున్నారు. ఇలాంటి భోజనం చేసే వారు క్యాన్సర్ బారిన పడే ప్రమాదం లేకపోలేదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. స్వీట్ షాపుల్లోనూ కల్తీయే.. ఏ సంతోషాన్ని పంచుకోవాలన్నా తీపితోనే మొదలుపెడతారు. అలాంటి మిఠాయిలే కల్తీ అయితే ఇక సంతోషం కొద్దిసేపటిదేనన్న విమర్శలు లేక పోలేదు. వీటిని తిన్న వారు ఆస్పత్రుల పాలవుతుండటం గమనార్హం. ఎందుకంటే.. మిఠాయిల తయారీలో వాడిన నూనెనే వాడటం, రుచి కోసం కెమికల్స్ వేయడం, కల్తీ పాలు, నెయ్యి, ఇతర పదార్థాలను క లుపుతూ ప్రజల ప్రాణాలతో చెల గాటమాడుతున్నారు. ఈ కల్తీ విషయం జిల్లాలో ఫుడ్సేఫ్టీ అధి కారులు జరిపిన తాజాబయట పడింది.

చుట్టపుచూపుగా తనిఖీలు..

అయితే ఫుడ్సేఫ్టీ అధికారులు ఏడాదికోసారి చుట్టపుచూపుగా తనిఖీలు చేసి మమా అనిపిస్తున్నారనే విమర్శలూ లేకపోలేదు. రెండు, మూడు హొటళ్లు, స్వీట్ షాపులను తనిఖీ చేసి చేతులు దులుపు కుంటున్నారు. అధికారులు 'మామూలు'గా వ్యవహరిస్తూ కఠిన చర్యలకు వెనుకాడుతుండడంతో నిర్వాహకులు జంకడం లేదనే ఆరోపణలు వినిపి స్తున్నాయి. ఫుడ్ సేఫ్టీకి సంబంధించి జిల్లాలో ఒక్క ఇన్చార్జి అధికారి మాత్రమే ఉన్నారు. జిల్లా వైద్యా రోగ్య శాఖలో పనిచేసే ఆ అధికారి ఆ శాఖలో పలు అదనపు బాధ్యతలతో పాటు ఫుడ్సేఫ్టీ ఇన్చార్జీగాను వ్యవహరిస్తుండడం గమనార్హం. ఇదివరకు ఇక్కడ పనిచేసిన ఎఫ్ఎస్వో విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు గాను ఆ అధికారిని మరో జిల్లాకు బదిలీ చేశారు. దీంతో ఇక్కడ తనిఖీల జాడ లేకుండా పోయినట్లు తెలుస్తోంది. వరంగల్ జిల్లాకు చెందిన ఓ అ ధికారినికి ఇన్చార్జి బాధ్యతలు అప్పగించినా ఇక్కడ విధులు నిర్వహించేందుకు ససేమిరా అంటున్నట్లు సమాచారం.

ఆధునిక పద్ధతుల్లో సంప్రదాయ పంటలు

సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలి

నిర్మల్, డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం)

ఆధునిక పద్ధతులలో సంప్రదాయ పంటలు సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ ఆహార భద్రత పథకం-2024, కింద జిల్లాలో వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న కార్యాచరణ పై వ్యవసాయ శాఖ అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆధునిక పద్ధతుల ద్వారా సాంప్రదాయ పంటలు సాగు చేస్తూ అధిక దిగుబడులు సాధించేలా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో వరి, జొన్న, నూనె గింజలు, పప్పు ధాన్యముల విస్తీర్ణం పెంచాలని, అలాగే అధిక దిగుబడులు సాధించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందుకుగాను కార్యాచరణ అమలుకు కోటి రూపాయల నివేదిక ఆమోదించడం జరిగిందన్నారు. కృత్రిమ ఎరువులు అధికంగా వాడటం వల్ల భూసారం దెబ్బ తినడంతో పాటు, వాటి ద్వారా పండిన పంటలు అనేక రకాల వ్యాధులకు కారణమవుతాయని తెలిపారు. ఇప్పటికే ప్రజలంతా సేంద్రీయ ఉత్పత్తుల వైపు మల్లుతున్నారని తెలిపారు. సహజ సిద్ధ ఎరువులతో పండించిన పంటలకు విపణిలో మంచి గిరాకీ ఉందన్నారు. రైతులందరికీ సేంద్రియ వ్యవసాయ ప్రాధాన్యంపై అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించి, సహజ సిద్ధ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని సూచించారు. వేప నూనెను పంటల ఎరువుగా విరివిగా ఉపయోగించడం వల్ల అధిక దిగుబడులు సాధించి, లాభాలు పొందవచ్చునన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా స్వయం సంఘాల వారిచే ఈ వేప నూనె తయారీ ప్రారంభించి ఇరువర్గాలు లాభం పొందేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటికే సేంద్రియ వ్యవసాయ పద్ధతులను పాటిస్తున్న రైతులను గుర్తించి, సంఘాలను ఏర్పాటు చేసి లబ్ధి పొందే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. సేంద్రియ వ్యవసాయంపై ఆసక్తి ఉన్న మరింత మంది రైతులను గుర్తించి, 'రైతుల ద్వారా రైతులకు అవగాహన' అనే విధానం ద్వారా సేంద్రియ పంటలను సాగుపై అవగాహన కల్పించాలన్నారు. సేంద్రియ వ్యవసాయ క్షేత్రాలకు ఆసక్తి ఉన్న రైతులను తీసుకెళ్లి మెలకువలను నేర్పాలని, సేంద్రియ పద్ధతుల్లో చిరుధాన్యాలు, నూనె గింజల సాగును ప్రోత్సహించాలాన్నారు. మహిళా శక్తి క్యాంటీన్లలో సేంద్రియ ఉత్పత్తుల ఆహార పదార్థాలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. అనంతరం కడెం వ్యవసాయ శాఖ విత్తన ఉత్పత్తి కేంద్రానికి మంజూరైనా పట్టా పాస్ బుక్ను అధికారులకు కలెక్టర్ అందజేశారు. జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, డిఆర్డిఓ విజయలక్ష్మి, మార్క్ ఫైడ్ డిఎం ప్రవీణ్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వసతిగృహ విద్యార్థుల

ఆరోగ్యంపై దృష్టి సారించాలి

వాంకిడి, డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం)

ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాల్లో విద్యార్థుల ఆర్యోగంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ వెంకటేష్దోత్రే అన్నారు. శనివారం మండలకేంద్రంలో గల సాంఘిక సంక్షేమ బాలురవసతి గృహం, వెనెకబడిన తరగతుల బాలుర వసతిగృహాలను ఆకస్మికంగా సందర్శించి వంటగదులు, విద్యార్థులు నిద్రించే గదులను పరిశీలించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు నూతన మోనూ ప్రకారం పోషకవిలువలు కలిగినఆహారాన్ని అందించాల న్నారు. సకాలంలో తాజాకూరగాయలు, నాణ్యతగల నిత్యావసర సరకులను వినియోగించాలన్నారు. కాలం చెల్లిన సామగ్రిని వినియోగిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలను సందర్శించి విద్యార్థుల మధ్యాహ్న భోజన నాణ్య తను పరిశీలించారు. మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని సూచించారు. విద్యార్థులకు అదనంగా 10 మూత్రశాలలు, శౌచాలయాలు నిర్మించేం దుకు ప్రతిపాదనలు సిద్ధం చేయా లని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహ సీల్దార్ రియాజ్అలి, ఎంపీడీవో ప్రవీణ్కుమార్, వసతిగృహ సంక్షేమ అధికారులు, పాఠశాల హెచ్ఎం, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

స్వాధీనం చేసుకున్న భూమిని రైతులకు తిరిగి ఇవ్వాలి

ముథోల్, డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం)

క్రీడా ప్రాంగణాల నిర్మాణం కోసం తీసుకున్న రైతుల పట్టా భూమిని తిరిగి వారికే అప్పగించా లని లేనిచో ఈ నెల 23న బాధిత రైతుల కుటుంబ సభ్యులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్ అన్నారు. శనివారం లోకేశ్వరం మండలంలోని నరసింహ నగర్ తండా, రాజేష్ బాబు తండాల్లో గత ప్రభుత్వం చేపట్టిన క్రీడా ప్రాంగణాలను ఆ సంఘం నాయకులతో కలిసి పరిశీలించారు. గత ప్రభుత్వం రైతుల పట్టా భూములను లాక్కొని హరిత, స్మశానవాటికలు, క్రీడా ప్రాంగణాల నిర్మాణం చేపట్టడం జరిగిందని, అలాంటి భూములను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే తిరిగి ఆ రైతులకి అప్పగిస్తా మని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. రైతులకు న్యాయం చేయాలన్నారు.

విద్యాహక్కు చట్టం కింద
ఉద్యోగ నియామకాలు జరపాలి

■ విద్యా హక్కు, భాషా ప్రాతిపదికన షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ఉపాధ్యాయ నియామకాలు జరుపాలి
■ ముఖ్యంమత్రి రేవంత్ రెడ్డికి ఆదివాసీ ఎమ్మెల్యేల ప్రతినిధి బృందం విజ్ఞప్తి

ఆదిలాబాద్, డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం)
షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ఉద్యోగ, ఉపాధ్యాయుల నియామకానికి సంబందించిన జి.ఓ.3ని సుప్రీం కోర్టు కొట్టివేయడంతో షెడ్యూల్డ్ ఏరియాలోని గిరిజన నిరుద్యోగుల పరిస్థితి అగమ్య గొచరంగా తయారైందని జి. ఓ.3కి బదులుగా విద్యా హక్కు చట్టం కింద భాషా ప్రాతిపదిక మీద ఉద్యోగ, ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలని అవి కూడ ఐటిడిఎ ద్వారా చేపట్టాలని మంత్రి సీతక్క నాయకత్వంలో ఎమ్మెల్యేలు వెడ్మ బొజ్జు పటేల్, కోరం కనకయ్య, కడాడి నారాయణ, పాయం వెంకటేశ్వర్లు, ఆదివాసీ ప్రొఫెసర్లు చిదం కిషోర్, డాక్టర్ అనురాధ,జి. వెంకట రమణ, డాక్టర్ పద్మజ తదితరులతో కూడిన ప్రతినిధి బృదం శనివారం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి కోరారు. భాషా ప్రతిపదికన నియామకాలు జరిగితే గోండు, కోలాం, మన్నెవార్, నాయకపోడ్, కోయ తదితర ఆదివాసి తెగలకు న్యాయం జరుగడమే కాకుండా ఆయా తెగల విద్యార్థులకు కూడ గుణాత్మక విద్య అందుతుందని ప్రతినిధి బృదం సీఎం దృష్టికి తీసుకెళ్ళింది. ఈ అంశంపై సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. భాషా ప్రాతిపదిక మీద నియామకాలు చేపట్టే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ముఖ్య మంత్రి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సూచించారు. ఇదిలా ఉండగా ఆదివాసుల్లో ఐఎఎస్, ఐపిఎస్ అధికారులే లేరని విద్యా వంతులైన యువత సివిల్ సర్వీస్ పరీక్షలకు హాజయ్యేందుకు ఆసక్తి కనబరుస్తున్న వారికి సదుపాయాలు లేకపోవడంతో వెనుకడుగు వేసే పరిస్థితి ఉందని హైదరాబాద్‌లో ఆదివాసుల కోసం ప్రత్యేకంగా ఐఎఎస్ అకాడమీ ఏర్పాటు చేయాలని ప్రత్యేకంగా యువకులకు నాలుగు, యువతులకు నాలుగు హాస్టళ్ళు ఏర్పాటు చేయాలని, గ్రూప్ పరీక్షలకు సిద్ధమౌవుతున్న అభ్యర్థులకు భోజన, వసతి సౌకార్యాలు ఏర్పాటు చేయాలని వారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. దీని సీఎం సానుకూలంగా స్పందించారు. ఇదిలా ఉండగా ఇందిరమ్మ ఇండ్లు ఆదివాసులందరికి అందే విధంగా ఐటిడిఎ లకు ప్రత్యేక కోటా మంజూరు చేయాలని కోరగా వెంటనే చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శిని ఆదేశించారు.

లింగనిర్ధారణ పరీక్షలు..
చట్టరీత్యా నేరం

ఆదిలాబాద్, డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం)
లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం అని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. జిల్లా స్థాయి బహుళ సభ్యుల సముచిత అధికార కమిటీ లింగ నిర్ధారణ చట్టంపై శనివారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా ప్రధాన న్యాయవాది ప్రభాకర్, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, జిల్లా లీగల్ అథారిటీ సౌజన్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఆసుపత్రులు, అల్ట్రా సౌండ్ స్కానింగ్ కేంద్రాలలో లింగ నిర్ధారణ పరీక్షలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. జిల్లా సరిహద్దులో మహారాష్ట్రకు దగ్గరగా ఉన్న మండలంలో సెక్స్ రేషియో తక్కువగా ఉన్న ప్రాంతాలలో విజిలెన్స్ ఏర్పాటుతో పాటు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని చర్చించారు. అన్ని స్కానింగ్ కేంద్రాలలో వచ్చే రిపోర్ట్స్ ఎప్పటికప్పుడు నవీకరించాలని, ఎలాంటి పొరపాట్లు జరిగినా, ఆ స్కానింగ్ కేంద్రంపై పోలీస్ శాఖ సహకారం తో చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ తెలిపారు. జిల్లా యంత్రాంగం ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ఆస్పత్రులు, ఆల్ట్రా సౌండ్ స్కానింగ్ కేంద్రాలలో లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్లు తెలిస్తే జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి నరేందర్, డిప్యూటీ వైద్యాధికారి సాధన, తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి ఇద్దరు మృతి

బేల, డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం)
బేల మండలం సొంఖాస్, డోప్టల గ్రామాలకు చెందిన ఇద్దరు యువకులు శనివారం పురుగుల మందు తాగి బలవన్మరణానికి పాల్పడినట్లు ఎస్సై దివ్య భారతి తెలిపారు. సోంకాస్ గ్రామానికి చెందిన మేస్రంసచిన్ (26) కడుపునొప్పి భరించలేక ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు సేవించడంతో గమనించిన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా చికిత్స మృతి చెందాడు, అదే విధంగా ధాప్తల గ్రామానికి చెందిన మేకల విలాస్ (41) మద్యానికి బానిసై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.

వసతి గృహ సంక్షేమాధికారిని సస్పెండ్

ఆసిఫాబాద్, డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం)
కొమురంభీం జిల్లా ఆసిఫాబాద్ బీసీ బాలికల వసతి గృహం లో ఉంటూ డీఎడ్ రెండవ సంవత్సరం చదువుతున్న వెంకటలక్ష్మి (19) అనే విద్యార్థిని శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషయంలో విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు నిఖత్ తరన్నంను సంక్షేమాధికారిని నుండి సస్పెండ్ చేస్తూ కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఉత్తర్వులు జారీ చేశారు.

అందుగులగూడలో ఉద్రిక్తత

■ సిబ్బంది నిర్లక్ష్యంతోనే విద్యార్థిని మృతి ■ న్యాయం చేయకపోతే మృతదేహంతో ఆందోళన చేస్తామని హెచ్చరిక
■ పోలీసులు, ఆందోళనకారుల మధ్య తోపులాట ■ ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

బెజ్జూర్, డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం)
మండలంలోని అందుగులగూడ గ్రామానికి చెందిన డీఎడ్ విద్యార్థిని తొర్రెం వెంకటలక్ష్మి(19) శుక్రవారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జన్కాపూర్ బీసీ పోస్ట్‌మెట్రిక్ వసతిగృహంలో అనారోగ్యంతో మృతిచెందింది. అయితే వసతిగృహం అధికారుల నిర్లక్ష్యం కారణంగానే మృతిచెందిందని శనివారం అందుగులగూడ గ్రామంలో కుటుంబసభ్యులు ఆందోళన చేశారు. వారికి బీఆర్ఎస్ నాయకులు మద్దతు పలికారు. విద్యార్థిని కుటుంబసభ్యులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు ఎలాంటి స్పష్టత ఇవ్వకపోవడంతో ఆందోళనకు దిగారు. కుటుంబాన్ని ఆదుకొని, నష్టపరిహారంతోపాటు ప్రభుత్వ ఉద్యోగం, డబుల్ బెడ్‌రూం ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెండు గంటల పాటు ఆందోళన చేశారు. కౌటాల సీఐ ముత్యం రమేష్, ఎస్సైలు ప్రవీణ్‌కుమార్, నరేష్, మధుకర్ రంగప్రవేశం చేసి ఆందోళనకారులను చెదరగొట్టే ప్రయత్నం చేసినా సద్దుమణగలేదు. సబ్ కలెక్టర్ వచ్చి న్యాయం చేయాలని లేకపోతే విద్యార్థి మృతదేహంతో ఆసిఫాబాద్‌కు వెళ్లి ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ క్రమంలో మృతదేహాన్ని తీసుకెళ్లే ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. దీంతో బీఆర్ఎస్ నాయకులు రాంప్రసాద్, సారయ్యను పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ క్రమంలో ఆందోళనకారులు పోలీసులు డౌన్‌డౌన్, పోలీసుల జులుం నశించాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం బీఆర్ఎస్ తాలుకా నాయకుడు లెండుగురె శ్యాంరావు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

కుటుంబానికి న్యాయం చేస్తాం: సబ్‌కలెక్టర్..
మృతిచెందిన విద్యార్థిని కుటుంబాన్ని కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్ల పరామర్శించారు. అధికారుల నిర్లక్ష్యంతోనే తమ కూతురు మృతి చెందిందని తల్లి ఆనంద సబ్‌కలెక్టర్ వద్ద గోడును వెల్లబోసుకుంది. తమ కుటుం బానికి న్యాయం చేయాలని కోరింది. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్.. జిల్లా కలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇచ్చి న్యాయం చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. విద్యార్థి మృతిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి కమిటీ ఏర్పాటు చేసి న్యాయం చేస్తామన్నారు. ఆమెవెంట తహసీల్దార్ భూమేశ్వర్, ఆసిఫాబాద్ ఇన్‌చార్జీ తహసీల్దార్ పోశన్న, డీటీ బీమ్లా నాయక్ ఆర్ఐ సంతోష్ ఉన్నారు.

సింగరేణి సంస్థకు ఎనర్షియా అవార్డు ప్రదానం

మంచిర్యాల (బెల్లంపల్లి), డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం)
సింగరేణి సంస్థకు జాతీయస్థాయిలో అత్యుత్తమ పర్యావరణహిత మైనింగ్, సోలార్ ఉత్పాదక సంస్థగా ప్రతిష్టాత్మక ఎనర్షియా అవార్డును విశాఖపట్నంలో బహూకరించారు. ఎనర్షియా17వ పర్యావరణ మైనింగ్, సాంప్రదాయేతర ఇంధన వనరుల జాతీయస్థాయిలో ఇండియాస్ బెస్ట్ అండ్ మోస్ట్ సస్టైనబుల్ కోల్ మైనింగ్ అండ్ ఆపరేషన్ విత్ రెన్యువబుల్ ఎనర్జీ అనే అవార్డును కేంద్ర ఎలక్ట్రిసిటీ అథారిటీ ఛైర్మన్ ఘన్ శ్యామ్ ప్రసాద్ నుండి సింగరేణి సంస్థ సీఎండీ తరసున డైరెక్టర్ ఇ అండ్ ఎం. డి సత్యనారాయణ రావు, జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ ఎస్ డి.ఎం సుభాని స్వీకరించారు. శనివారం ఉదయం హైదరాబాద్ సింగరేణి భవన్ లో జీఎం (కో ఆర్డినేషన్) ఎస్ డి ఎం సుభాని ఈ అవార్డును సంస్థ ఛైర్మన్, ఎండి ఎన్ ఎన్ బలరామ్ కు అందజేశారు. ఈ సందర్భంగా సీఎండీ ఎన్. బలరామ్ మాట్లాడుతూ రామగుండంలో 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ ప్లాంట్ ఏర్పాటు కు సిద్ధం కావడం, భారీ జలాశయాల్లో ఫ్లోటింగ్ సోలార్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తుండటం, కార్బన్ డై యాక్సైడ్ నుంచి మిథనాలు తయారీ, భారీగా మొక్కల పెంపకం వంటి కార్యక్రమాలకు గుర్తింపు లభించిందన్నారు. ఇక ముందు కూడా సింగరేణి సంస్థ పర్యావరణహిత మైనింగ్‌ను పెంపొందిస్తూ సోలార్ విద్యుత్తు పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు.

అదిలాబాద్ డీటీసీగా
రవీందర్ కుమార్

రవాణా శాఖలో పదోన్నతులు..

ఆదిలాబాద్, డిసెంబర్ 21 (ప్రభాత సమాచారం)
రవాణా శాఖలో డిటీసిలు, జేటీసిలుగా పదోన్నతులు పొందిన అధికారులకు పోస్టింగ్‌లు ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. డిప్యూటి ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్లుగా పదోన్నతులు పొందిన రవీందర్ కుమార్‌ను అదిలాబాద్ డిటీసిగా, నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.